


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 04-11-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 48 పేజీలు : 8 వెల : 1 రూపాయి

అనిశా ఉద్యోగుల తనిఖీలు

రవాణా శాఖ ఉద్యోగి వెంకటరావు ఇంటిపై

# సెంట్రల్ ఎసిబి దాడులు

- ఆదాయానికి మించిన ఆస్తుల గుర్తింపు
- ఇప్పటికే పలు కేసులలో నిందితుడు
- ఏకకాలంలో పది చోట్ల సోదాలు
- మురళీనగర్ ప్రాంతంలో 5 కోట్ల విలువైన 2 భవంతుల గుర్తింపు
- సిఐయూ అడిషినల్ ఎస్పి రమాదేవి నేతృత్వంలో సోదాలు





విశాఖ క్రైం : ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని నేపథ్యంలో విశాఖ డిటీసీ కార్యాలయంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శరగడం వెంకట్రావు ఆస్తులపై ఏసీబీ సిఐయూ బృందం శనివారం ఉదయం మురళీనగర్‌లో అతని నివాసంపై దాడులు నిర్వహించారు. ఈమేరకు సిఐయూ అడిషనల్ ఎస్పి రమాదేవి వివరాలు వెల్లడించారు. విశాఖ రవాణా శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకటరావు ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారన్న సమాచారం మేరకు ఎసిబి డైరెక్టర్ జనరల్ ఠాగూర్ అదేశాలతో అతడి ఇంటిపై నగరంలో గాజువాక, అక్కయ్యపాలెం, అడ్డూరు, అరిపాక, విజయరామరాజు పేటల్లో సన్నిహితులు, బంధువుల ఇళ్లలో సోదాలు చెపట్టామన్నారు . ప్రస్తుతం మురళీనగర్ వాకర్స్ పార్కు సమీపంలో సుమారు 5 కోట్ల విలువ చేసే రెండు భవనాలు, గాజువాకలో కుటుంబ సభ్యుల పేరుమీద ఉన్న ఒక ఇల్లు , అరిపాక సబ్బవరం మండలం వద్ద 5.60 ఎకరాల వ్యవసాయ భూమి, ఒక ఇల్లు, బ్యాంక్‌లో 25 లక్షల నగదు, 10 లక్షల ఎల్ .ఐ .సి పాలసీ ఉన్నట్లు గుర్తించామని అదేవిధంగా అతడి ఇంట్లో ఉన్న 500 గ్రాముల బంగారు అభరణాలు, 3 కిలోల వెండి అభరణాలు,

తరువాయి 2లో..

# పోలవరం సమీపంలో రోడ్డుపై బీటలు



- ప్రాజెక్ట్ వద్ద కలకలం
- భూప్రకంపనలని ప్రజల భయాందోళన
- ఏజెన్సీ గ్రామాలకు నిలచిన రాకపోకలు
- ప్రాజెక్ట్‌కు ఎలాంటి ప్రమాదం లేదు
- వాతావరణంలో మార్పులవల్లే పగుళ్లు
- ఆర్టీజీఎస్ అధికారుల స్పష్టీకరణ

జంగారెడ్డిగూడెం : పశ్చిమగోదావరి జిల్లా పోలవరం ప్రాజెక్ట్ వద్ద కలకలం రేగింది. ప్రాజెక్ట్‌కు వెళ్లే రహదారి బీటలు వారడంతో భూకంపం వచ్చిందంటూ కార్మికులు పరుగులు తీశారు.

రహదారిపై బీటలు భారీగా ఏర్పడ్డాయి. ప్రాజెక్ట్ వద్ద ఒక్కసారిగా భూమీ చీలి పోయింది. దీంతో ప్రజలు భయాందోళనతో పరుగులు తీశారు.

పోలవరం ప్రాజెక్ట్ చెక్‌పోస్టు సమీపంలో భారీగా పగుళ్లు ఏర్పాడ్డాయి. రోడ్లు చీలిపోయాయి. హఠాత్తుగా జరిగిన ఈ పరిణామంతో వాహనాలు నడుపుతున్న డ్రైవర్లు తమ వాహనాలను అక్కడే వదిలేసి పరుగులు తీశారు. మరోవైపు విద్యుత్ స్తంభాలు కూడా కూలిపోయాయి. రోడ్లు చీలిపోవడంతో ఏజెన్సీ గ్రామాలకు వెళ్లే రాకపోకలు స్తంభించాయి.

దీంతో అధికారులు రహదారిని మూసివేశారు. ఈ కారణంగా పోలవరం మండలంలోని ఏజెన్సీ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మరో మూడు గంటల్లో రహదారిని పునరుద్ధరిస్తామని ప్రాజెక్ట్ ప్రధాన సలహా దారుడు రమేశ్ బాబు తెలిపారు.

మరోవైపు పోలవరం సమీపంలోని మట్టిరోడ్డు పగుళ్లపై ప్రభుత్వం వివరణ కోరింది.

పగుళ్ల ఏర్పడిన ప్రాంతాన్ని

తరువాయి 2లో..



# తెలుగువారి ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టారు

జగన్‌తోనూ కలుస్తారేమో!

కాంగ్రెస్, తెదేపా

మైత్రి బంధంపై విమర్శనాస్త్రాలు



అమరావతి : కాంగ్రెస్, తెదేపా మైత్రి బంధంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఫేస్‌బుక్ వేదికగా విమర్శలకు దిగారు. గతంలో కాంగ్రెస్ పార్టీ, సోనియాగాంధీపై చంద్రబాబు చేసిన విమర్శల్ని పవన్ తన ఫేస్ బుక్ ఖాతాలో పోస్టు

తరువాయి 2లో..

# మోదీ పాలన అంతానికే కాంగ్రెస్‌తో కలిశాం



అమరావతి : ప్రధాని నరేంద్ర మోదీ నియంతలా దుష్టపాలన సాగిస్తుంటే ప్రశ్నించని ఏపీ ప్రతిపక్షాలు తెదేపా ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పిస్తున్నాయని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. భాజపా పాలనకు చరమగీతం పాడేందుకే ఫరూక్ అబ్దుల్లా, శరద్ పవార్, ములాయం సింగ్ లాంటి సీనియర్ నేతలతోనూ, కాంగ్రెస్‌తోనూ కలసి పనిచేసేందుకు ప్రయత్నిస్తుంటే దాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. మోదీ పాలనను అంతమొందించేందుకు

తరువాయి 2లో..




# 10, 11 తేదీల్లో భీమిలి ఉత్సవాలు

అంగరంగ వైభవంగా నిర్వహణకు ఏర్పాట్లు .. అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేయాలి

స్థానిక సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా కార్యక్రమాలు

మహిళలకు ముగ్గులు, వంటల పోటీలు, యువతకు క్రీడల పోటీలు

ప్రణాళికాబద్ధంగా పనుల నిర్వహణకు కమిటీలు ఏర్పాటు

రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాస రావు

విశాఖపట్నం: ఈ నెల 10, 11 తేదీల్లో భీమిలి ఉత్సవ నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర మానవ అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాస అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం గవర్నర్ బంగ్లాలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ రాధాకృష్ణమూర్తి, వి ఎం ఆర్ డి ఏ సెక్రటరీ శ్రీనివాస్ తదితరులతో మంత్రి

తరువాయి 2లో..









# బాబు పచ్చి అవకాశవాది

- ఆయనకు నైతిక విలువలు, సిద్ధాంతాలు లేవు
- రాష్ట్రాన్ని విభజించిన శక్తులతో కలిశారు
- మళ్లీ బీజేపీతో జతకడతారేమో!
- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజం



హైదరాబాద్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పచ్చి అవకాశవాదని.. ఆయనకు ఎలాంటి నైతిక విలువలు, సిద్ధాంతాలు గానీ లేనే లేవని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు వైఎస్ జగన్ తన అభిప్రాయాలను ట్విట్టర్‌లో పోస్టు చేశారు. ఢిల్లీలో రాహుల్‌గాంధీ చంద్రబాబు కలయికపై జగన్ స్పందిస్తూ.. 1956 నవంబర్ 1వ తేదీన అవిభక్త ఆంధ్రప్రదేశ్ అవతరించిన రోజే.. రాష్ట్రాన్ని ముక్కలుగా విడగొట్టిన శక్తులతో చంద్రబాబు చేతులు కలిపి దారుణానికి ఒడిగట్టారని పేర్కొన్నారు.

**మళ్లీ బీజేపీతో జతకడతారేమో!**

చంద్రబాబునాయుడు అవసరమైనప్పుడు బీజేపీని వాడుకున్నారు. ప్రత్యేక హోదా ఇచ్చే విషయంలో వారు రాష్ట్రానికి ద్రోహం చేసినా కలిసి కాపురం చేశారు. రాష్ట్రాన్ని ముక్కలుగా విడగొట్టిన కాంగ్రెస్‌నూ ఇప్పుడు వాడుకుంటారు. దేశం కోసం, మళ్లీ

తరువాయి 2లో..



## టీడీపీ సభ్యత్వల నమోదు కు విశేష స్పందన



కంచరపాలెం : జీవీఎంసీ 41 వ వార్డు పరిది పలు ప్రాంతల్లో టీడీపీ వార్డు నాయకులు పెంటకోట అజయ్ బాబు ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న టీడీపీ సభ్యత్వ నమోదు కు విశేష స్పందన లబిస్తుంది.

ఈమేరకు ఇప్పటివరకు నిర్వహించిన సభ్యత్వ నమోదు లో 176 మంది సభ్యులు నమోదు చూసుకున్నారని ఇంక్కా 10 రోజుల వరకు సభ్యత్వ నమోదు కొనసాగుతుందని ఈసందర్భంగా అజయ్ బాబు పెర్కొన్నారు.

కార్యక్రమంలో నర్సింగరావు ,తిరుపతిరావు, శ్రీను తదితరులు పాల్గున్నారు .

## వేడుకగా ఆలా హ్జ్రత్ వందవ సమావేశం ....



కంచరపాలెం : ఆలా హ్జ్రత్ వందవ సమావేశం పంజాబ్ హోటల్ కూడలి జి.ఎన్ మెన్షన్ వద్ద శనివారం సాయంత్రం వేడుకగా నిర్వహించారు. ఈమేరకు హాజీ బర్కత్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆలా హ్జ్రత్ వందవ సమావేశం పాల్గున్న సున్ని ముస్లిం మత గురువు మౌలాన ముఫ్తీ ఆఫాఖ్ అహ్మద్ ముజద్దిది(కన్నొజ్)ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ సున్నీ మతం ను ఆలా హ్జ్రత్ విశిష్టత గురించి వివరించినారు. శాంతి స్థాపనకు కృషి చేయాలని సూచించారు . కార్యక్రమంలో పాల్గున్న ముస్లిం సోదరులు నాతే ఖలంలు అలపించారు. అంతకు ముందు ప్రత్యేక నమాజు ను ఆచరించి చిన్నారులు ఖురాన్ పఠించారు.

ఈకార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గున్నారు .

## పేదల ఆరోగ్యానికి చంద్రన్న భరోసా

- పేదల వైద్యానికే అధిక ప్రాధాన్యం
- విశాఖ దక్షిణం, 27వ వార్డులో - కిడ్నీ డయాలసిస్ బాధితులకు
- రూ. 2,500లు పింఛను అందించిన ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖ సిటీ : ఎన్టీఆర్ ఆరోగ్య సేవ, ముఖ్యమంత్రి సహాయ నిధితో సీఎం చంద్రబాబు పేదల ఆరోగ్యానికి శత శాతం భరోసా అందిస్తున్నారని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కొనియాడారు. ఆర్థిక ఇబ్బందులున్నా పేదల వైద్యానికే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని వివరించారు. విశాఖ దక్షిణం, 27వ వార్డులో కిడ్నీ డయాలసిస్ బాధితులకు ఆయన రూ. 2,500 చొప్పున పింఛను అందజేశారు. గొల్లలపాలెంనకు చెందిన సారిపిల్లి శ్రీనివాస్ కిడ్నీ డయాలసిస్ బాధితుడు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆయనకు పింఛను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు అనారోగ్యం బారిన పడితే ఆందోళన చెందవద్దన్నారు. వైద్యం, మందుల ఖర్చులకు కలత చెందవద్దని ఫోన్ చేసి వివరాలు తెలియజేస్తే అన్నీ తామే చూసుకుంటామని భరోసా ఇచ్చారు. పేద కుటుంబాల్లో ఇంట్లో ఎవరైనా మంచాన పడితే ఆ కుటుంబం పరిస్థితి దయనీయంగా మారుతుందన్నారు. ఇంటి పెద్దే మంచాన పడితే పరిస్థితి మరింత బాధాకరంగా వుంటుందన్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకునే సీఎం చంద్రబాబు పేద కుటుంబాలకు పెద్ద కొడుకులా అండగా వుంటున్నారని వివరించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బాపూ ఆనంద్, కండిబోటి నవీన్, కర్రి ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



*స్థానిక 25వ వార్డు షాదీఖానాలో పేద ముస్లింలకు డబుల్ బెడ్‌రూం గృహాలు, కుట్టుమిషన్లు అందజేసిన దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్. చిత్రంలో నజీర్, బాబ్జీ, హనీఫ్, జఫ్రుల్లా, నాసిఫ్, వాసుపల్లి దానేష్, మైలపల్లి శ్రీను, తదితరులున్నారు.*

## అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు



సింహాచలం : శ్రీ వరహాలక్ష్మీనరసింహస్వామి వారిని శనివారం వివిధ ప్రముఖులు దర్శించుకున్నారు స్వామిని దర్శించుకున్న వారిలో టీడీపీ ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ పి. గణబాబు కుటుంబసభ్యులతో దర్శించుకోగా డిపార్టుమెంటు ఆఫ్ డెఫన్స్ సెక్రటరీ ఆర్ డి చైర్మన్ డి ఆర్ డి ఓ డా జి సతీష్ రెడ్డి స్వామిని దర్శించుకున్నారు ముందుగా ఆలయ అధికారులు వీరికి ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలుకగా అంతరాలయంలో అర్చకస్వాములు ప్రముఖుల గోత్రనామములతో ప్రత్యేకార్చనలు చేయగా అనంతరం వీరు కప్పస్థంభం ఆలింగనం చేసుకోగా బేడా మండపంలో వీరికి వైదికులు వేదాశీర్వచనం పలుకగా ఆలయ ఏ ఈ ఓ ఆర్ వి ఎస్ ప్రసాద్ వీరికి స్వామి చిత్రపటం ప్రసాదములు అందజేశారు.

## జర్నలిస్టుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**వీజేఎఫ్ ఆధ్వర్యంలో ప్రమాద బీమా కార్డులు పంపిణీ**



విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. శనివారం ద్వారకనగర్‌లోని పౌర గ్రంథాలయంలో వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ఏర్పాటు చేసిన ప్రమాద బీమా కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలో 2283 మందికి అక్రిడేషన్లు ఇవ్వడం జరిగిందన్నారు. 637 మంది హెల్త్ ఇన్స్యూరెన్స్ కార్డులకు , 1529 మంది ప్రమాద బీమా కార్డులకు ప్రీమియం చెల్లించారన్నారు. ప్రమాద బీమా కార్డులకు సంబంధించి వైజాగ్ జర్నలిస్టుల పోరం వందలాది మంది జర్నలిస్టులకు ప్రీమియం మొత్తం చెల్లించడం అభినందనీయమన్నారు. జర్నలిస్టులకు నిరంతరం తన సహాయ సహకారాలు వుంటాయన్నారు. ఇళ్ళ స్థలాలు, త్రీ బెడ్ రూమ్ హౌసింగ్‌తో పాటు పెండింగ్ సమస్యలను దశలవారీగా పరిష్కరించడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వీజేఎప్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, కార్యదర్శి ఎస్ దుర్గారావులు మాట్లాడుతూ సభ్యుల సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. ప్రమాద బీమా కార్డు కల్గి వున్న జర్నలిస్టు అనుకోని విధంగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందితే తక్షణమే 10 లక్షల రూపాయిలు మృతిని కుటుంబానికి అందచేస్తారన్నారు. ఒకవేళ గాయపడితే తీవ్రతను బట్టి దశలవారీగా 10వేలు చొప్పున చెల్లించడం జరుగుతుందన్నారు. హెల్త్ ఇన్స్యూరెన్స్ కార్డులు అమలోనికి వచ్చాయన్నారు. ఈ సందర్భంగా ప్రమాద బీమా కార్డులను మంత్రి గంటా అవిష్కరించి పలువురు జర్నలిస్టులకు అందచేశారు. తదుపరి మంత్రి గంటాను వీజేఎఫ్ పాలకవర్గం ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల డిప్యూటీ డైరెక్టర్ మణిరామ్, ఎపిఆర్ఓ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఆర్ నాగరాజ్ పట్నాయక్, సంయుక్త కార్యదర్శి దాడి రవికుమార్, కోశాధికారి పిఎన్ మూర్తి, కార్యవర్గసభ్యులు ఇరోతి ఈశ్వరావు, ఎమ్మెస్సార్ ప్రసాద్, వరలక్ష్మి, మాధవ్ డేవిడ్‌రాజ్ తదితర్లు పాల్గొన్నారు.

## ఏ రోజు చెత్త ఆ రోజు తరలించేలా చర్యలు తీసుకోండి



విశాఖపట్నం, వేపగుంట :- ఏ రోజు చెత్తను ఆ రోజే డంపింగ్ యార్డు నుండి తరలించేలా చర్యలు తీసుకోవాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. ఆరవ జోన్ చీమలాపల్లి చెత్త బదిలీ కేంద్రాన్ని శనివారం సందర్శించి పలు సూచనలు చేశారు. 15 రోజుల్లో చెత్తను తరలించడం, చెత్త లేకుండా చదును చేయాలని జోనల్ కమిషనర్ సత్యనారాయణ, ఇ.ఇ నరశింహారావును ఆదేశించారు. చెత్త బదిలీ కేంద్రాలను సంపద కేంద్రాలుగా రూపొందించాలని కోరారు. కంపోస్ట్ తయారీ ద్వార చెత్తను సద్వినియోగమ చేయాలని పేర్కోన్నారు. షెడ్స్, కంపోస్ట్ బెడ్స్ తయారీకి అవసరమైన నిధులకు ప్రతిపాదనలు రూపొందించాలని సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్‌ను ఆదేశించారు.

కార్యక్రమంలో సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, జోనల్ కమిషనర్ సత్యనారాయణ, ఇ.ఇ నరశింహారావు, ఏ.యం.ఓ.హెచ్ డా.లక్ష్మితులసి, ఏసిపి రామలింగారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

మొదటి పేజీ తరువాయి

## పోలవరం సమీపంలో రోడ్డుపై బీటలు

అధికారులు పరిశీలించారు. దీని వల్ల పోలవరం ప్రాజెక్టుకు ఎలాంటి ప్రమాదం లేదని ఆర్టీజీఎస్ స్పష్టం చేసింది. మట్టిలో తేమ శాతం తగ్గడం, వాతావరణంలో మార్పుల వల్లే పగుళ్లు ఏర్పడ్డాయని పేర్కొంది.

## సెంట్రల్ ఎసిబి దాడులు

3 కార్లు , 2 ద్విచక్ర వాహనాలు సీజ్ చేశామని తెలిపారు. ఇంకా అతడి పెరుమీద ఉన్న 5 బ్యాంక్ లాకర్లు తెరవాల్సి ఉందన్నారు. 1994లో విధుల్లోకి చేరిన వెంకటరావు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్ విధులు నిర్వహించారని ప్రస్తుతం విశాఖ ఉప రవాణా శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తునారని ఇతడిపై 2003లో ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారని అప్పట్లో ఎసిబి అధికారులు దాడులు నిర్వహించి 1.8 కోట్ల ఆస్తిని గుర్తించి ఆరెస్ట్ చేయడం జరిగిందని ప్రస్తుతం విచారణను ఎదుర్కుంటున్నారని తెలియజేసారు .

ఈమేరకు అతడి ఇంట్లో కొంత బంగారంతో పాటుగా కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్న అధికారులు అతడిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలిస్తామని తెలియజేశారు.

## 10, 11 తేదీల్లో భీమిలి ఉత్సవాలు

సమావేశమై భీమిలి ఉత్సవ ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భీమిలి చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఈ ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే విధంగా వివిధ పోటీలను నిర్వహించాలన్నారు. మహిళలకు ముగ్గులు వంటలు, మ్యూజికల్, చైర్ పోటీలు, యువతకు కబడ్డీ, క్రికెట్ వంటి క్రీడలు పోటీలు నిర్వహించాలన్నారు. ఆడపిల్లలకు ట్రెడిషనల్ డ్రెస్ పోటీలు నిర్వహించాలన్నారు. ప్రత్యేకంగా మత్స్యకారులకు యువతకు బోట్ రేస్ వంటి పోటీలు నిర్వహించాలన్నారు.

భీమిలి నియోజకవర్గం పరిధిలోని మండలాల్లోని యువతకు ఈ నెల 8 ,9 తేదీల్లో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించాలన్నారు. ఈ పోటీల్లో విజేతగా నిలిచిన వారికి 10వ తేదీన ఫైనల్ పోటీలు నిర్వహించి విజేతలను ప్రకటించాలన్నారు. ఈ పోటీల్లో విజేతగా నిలిచినవారికి బహుమతులు, జ్ఞాపికలు అందజేయాలన్నారు. 10, 11 తేదీల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు పలు కార్యక్రమాలతో పాటు, అన్ని ప్రముఖ కళా బృందాలతో పెద్ద ఎత్తున కార్నివాల్ నిర్వహించాలన్నారు. సాయంత్రం 6 గంటల నుండి 8.30 వరకు ప్రధాన వేదిక వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు, మ్యూజికల్ నైట్ వంటివి ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు అందరూ సమన్వయంతో పని చేస్తూ ఈ ఉత్సవం విజయవంతం చేయాలని మంత్రి కోరారు.

జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈ ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఇప్పటికే పలు కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయా కమిటీలు అప్పగించిన పనులు ప్రగతిలో ఉన్నాయన్నారు.

జిల్లా పర్యాటక శాఖ అధికారి పూర్ణిమ దేవి, భీమిలి జోనల్ కమిషనర్ దుర్గాప్రసాద్ , ఎంపీడీవో హరి ప్రసాద్ , జిల్లా విద్యాశాఖ అధికారి లింగేశ్వరరెడ్డి, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## మోదీ పాలన అంతానికే కాంగ్రెస్‌తో కలిశాం

కాంగ్రెస్‌తో కలిసి నడవాలని చంద్రబాబు ఓ చారిత్రక నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. తెలుగువారి ఆత్మగౌరవానికి భంగం కలిగినప్పుడల్లా తెలుగు దేశం పార్టీ జాతీయ రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించిందని దేవినేని గుర్తుచేశారు. దేశ వ్యాప్తంగా ఈ ప్రయత్నాలకు మంచి స్పందన వస్తోందన్నారు. దీనిపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆరోపణలు చేయడం ఏంటని మంత్రి ప్రశ్నించారు. ఆర్థికంగా కష్టాలున్నా పోలవరం లాంటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తుంటే.. నిధులివ్వని కేంద్రాన్ని ప్రశ్నించకుండా భాజపాతో పవన్, జగన్ పార్టీలు అంటకాగుతున్నాయని ఆరోపించారు. తెదేపాను దెబ్బతీయడానికే వైకాపా, జనసేన, భాజపా ఏకమ్యయాయని విమర్శించారు. ఈ కుట్రలను తిప్పి కొడతామన్నారు. తెలుగుజాతి హక్కులను కాపాడుకునేందుకు తెదేపా ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. సముద్రంలోకి వృథాగా వెళ్లాల్సిన 246 టీఎంసీల నీటిని ఒక నదీ ప్రవాహ ప్రాంతం నుంచి మరో నదీ ప్రవాహ ప్రాంతానికి తరలించిన ఘనత తెదేపా ప్రభుత్వానిదేనని మంత్రి వ్యాఖ్యానించారు.

## తెలుగువారి ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టారు

చేశారు. ఒకప్పుడు తిట్టుకున్న నేతలు ఇప్పుడు ఒకటవ్వడం అవకాశవాదం కాక మరేంటని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అన్న విషయం మరిచి తెలుగు వారి ఆత్మగౌరవం తాకట్టు పెట్టారని ఘాటుగా విమర్శించారు. త్వరలో చంద్రబాబు జగన్‌తోనూ కలిసే అవకాశం లేకపోలేదని ఎద్దేవా చేశారు. అసంబద్ధంగా జరిగిన రాష్ట్ర విభజనకు కాంగ్రెస్, భాజపా రెండూ కారణమేనన్నారు. హైదరాబాద్ నుంచి మనల్ని గెంటేయడంలో ఆ రెండు పార్టీలది కీలకపాత్ర అని అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్‌లోని అనుభవజ్ఞులైన నాయకులు ఈ విషయంలో సిగ్గుపడాలన్నారు.

***తుని సభానంతరం సత్యగిరి కొండపై బస***

తుని జిల్లా పర్యటనకు విచ్చేసిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్ తొలిరోజు బసను సత్యదేవుని సన్నిధిలోనే ఏర్పాటు చేశారు. తుని బహిరంగ సభ ముగించుకుని ఆయనకు సత్యగిరి కొండపై కేటాయించిన సీతా అతిథి గృహంలో ఏర్పాట్లు చేశారు. గతంలో రాజకీయ పర్యటనలకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రతిపక్షనేత వైఎస్ జగన్, ప్రజారాజ్యం పార్టీ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న చిరంజీవి వీరంతా రత్నగిరిపై బస చేసిన వారే.

ఎటువంటి రాజకీయ ముఖ్యపదవి లేకపోవడంతో దేవస్థానం అధికారులు పవన్‌కల్యాణ్ బస చేసిన అతిథిగృహానికి నిబంధనల ప్రకారం జనసేన నాయకుల నుంచి అద్దె కట్టించుకున్నారు. రాత్రి 11 గంటల సమయంలో తుని, ప్రత్తిపాడు నియోజకవర్గ నేతలతో జనసేనాని సమావేశమయ్యారు. శనివారం సత్యదేవుని దర్శనం చేసుకున్నారు.

## ~బాబు పచ్చి అవకాశవాది

అవసరమనుకున్నపుడు బీజేపీతో జతకడతారేమో. ఆయనకు సిద్ధాంతాలు, ఎలాంటి విలువలు గానీ, శషభిషలు గానీ ఉండవనేందుకు ఆయన వెనుక ఉన్న చరిత్రే సాక్ష్యంగా నిలుస్తుంది. అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

***టీడీపీ సీట్లు సర్దుబాటు కాలేదుః రమణ***

మహాకూటమిలో సీట్ల సర్దుబాటుపై చర్చలు కొనసాగుతున్నాయని తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు ఎల్ రమణ అన్నారు. సీట్ల సర్దుబాటు పూర్తయ్యాక, ఏ పార్టీ.. ఏ స్థానాల్లో బరిలోకి దిగుతుందో అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు. ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన సమావేశంలో టీపీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్, సీపీఐ నేత చాడ వెంకటరెడ్డిలు పాల్గొని సీట్ల సర్దుబాట్లపై చర్చించిన విషయం తెలిసిందే.

మహాకూటమిలో అతిపెద్ద పార్టీగా కాంగ్రెస్ 95 సీట్లలో పోటీ చేయనుండగా, టీడీపీకి 14 స్థానాలు కేటాయించారు. టీజేఎస్, సీపీఐలు పార్టీలు కలిసి 10 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు ఉత్తమ్ స్పష్టం చేసిన నేపథ్యంలో సీట్ల వివాదంతో పాటు స్థానాల వివాదం మొదలైనట్లు కనిపిస్తోంది. తమకు మరో రెండు సీట్లు కేటాయించాని టీడీపీ, కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరినట్లు సమాచారం. హైదరాబాద్‌లో సెటిలర్లు ఎక్కువగా ఉన్న ఏరియాలలో టీడీపీకి 5 సీట్లను కేటాయించారని, రాష్ట్ర ఇతర ప్రాంతాల్లో 9 స్థానాలు ఇచ్చారని ప్రచారం జరగడం టీడీపీ శ్రేణుల్లో కలవరం రేపుతోంది.

కాగా, ఇప్పటివరకూ 14 సీట్లు తమకు కేటాయించిన మాట వాస్తవమేనని, మరిన్ని స్థానాలు ఆశిస్తున్నట్లు రమణ చెబుతున్నారు. సీట్ల సర్దుబాటుతో పాటు పోటీ చేసే స్థానాలపై జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దని సూచించారు. వరంగల్ తూర్పు స్థానానికి బదులుగా పరకాల సీటు ఇవ్వాలని రేవూరి ప్రకాష్ రెడ్డి పట్టుబట్టగా, రాజేంద్రనగర్‌కు బదులుగా కంటోన్మెంట్ సీటు తీసుకోవాలని టీడీపీని కాంగ్రెస్ కోరుతోంది. మరోవైపు తమ సీట్లు తేలలేదని టీజేఎస్, సీపీఐలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. త్వరలో పార్టీల సీట్లతో పాటు పోటీ చేసే స్థానాలను అధికారికంగా ప్రకటిస్తామని కూటమి నేతలు చెబుతున్నారు.

## మా పోరాటాన్ని సినిమాతో పోల్చొద్దు

### ఏపీ మంత్రి లోకేశ్

అమరావతి : జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ప్రజాస్వామ్యాన్ని, దేశ వ్యవస్థలను భాజపా నిర్వీర్యం చేస్తోందని లోకేశ్ విమర్శించారు. భాజపాను గద్దె దించడం కోసం జాతీయ స్థాయిలో కూటమి ఏర్పాటును పవన్ ఫ్లాప్‌షో అనడం బాధాకరమన్నారు. ప్రత్యేక హోదా కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు దిల్లీ స్థాయిలో చేస్తున్న పోరాటాన్ని సినిమాతో పోల్చడం సరికాదని పేర్కొన్నారు.

# పరిపాలనా సౌలభ్యానికి సాంకేతిక సహకారం

**ఒసాకా వర్సిటీ ఆచార్యులు డాక్టర్ వెంకటేష్ రాఘవన్**



ఆంధ్ర విశ్వకళాపరిషత్: పరిపాలన సరళతరం చేయడానికి, సులభతరం చేసుకోవడానికి సాంకేతికత ఎంతగానో ఉపకరిస్తుందని జపాన్‌లోని ఒసాకా విశ్వ విద్యాలయం ఆచార్యులు డాక్టర్ వెంకటేష్ రాఘవన్ అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం జియో ఇంజనీరింగ్ విభాగం విభాగంలో నిర్వహించిన సదస్సులో పాల్గొనడానికి విచ్చేసిన ఆయన పలు విషయాలు తెలియజేశారు. ది ఓపెన్ సోర్స్ జియోస్పేషియల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుల్లో ఒకరైన రాఘవన్ జియో స్పేషియల్ టెక్నాలజీని బహుముఖంగా వినియోగంలోనికి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా విభిన్న సాఫ్ట్‌వేర్‌లను ఉచితంగా తమ సంస్థ అందుబాటులో ఉంచడం జరుగుతోందన్నారు. వీటిని నగరాల నిర్వహణ, పట్టణాల అభివృద్ధికి, స్మార్ట్ సిటీల రూపకల్పను విరివిగా ఉపయోగించడం జరుగుతోందన్నారు. తమ సంస్థ తయారు చేసిన సమాచారం, సాఫ్ట్‌వేర్‌లను అమెరికా, యుకె, దేశాలతో పాటు సౌత్ ఈస్ట్ ఏషియా దేశాలు విరివిగా వినియోగించడం జరుగుతోందన్నారు. గూగుల్ సంస్థ సైతం తమ సాంకేతికతను వినియోగిస్తున్నాయని తెలిపారు.

***స్మార్ట్ అగ్రికల్చర్ అవలంబించాలి....***

స్మార్ట్ అగ్రికల్చర్ నేడు విరివిగా చేపట్టాల్సిన అవసరం ఉంది. దీనికి సాఫ్ట్‌వేర్‌తో పాటు కొంత హార్డ్‌వేర్ అవసరం ఏర్పడుతుందన్నారు. సెన్సార్‌లతో నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. వెదర్ పెరామీటర్స్‌ను గణించడం, సాయిల్ నాణ్యత గుర్తించడం వంటివి చేసి రైతులు సమాచారాన్ని అందించాలి. తద్వారా ఉత్పత్తిని పెంపుదల చేయడానికి ఉపకరిస్తుంది. ఇటువంటి హార్డ్‌వేర్‌లు దేశీయంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా మేకిన్ ఇండియా సాకారం సాధ్యపడుతుందన్నారు.

***ఐటి బేస్డ్ మేనేజ్‌మెంట్...***

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఐటి ఆధారితంగా నిర్వహణ సాధ్యపడుతోంది. నేడు అందుబాటులో ఉన్న సాంకేతికతను పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం ద్వారా నిర్వహణ సులభమవుతుంది. విభిన్న సమస్యలకు సాంకేతికపరమైన పరిష్కారాలను చూపే దిశగా పనిచేస్తున్నాము. ప్రపంచ వ్యాప్తంగా వివిధ సంస్థలు సమాచార సేకరణకు ఖర్చు చేస్తున్నాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారాన్ని విశ్లేషించి, అణ్వాయించుకుంటే సరిపోతుంది. ప్రత్యేకంగా సమాచార సేకరణకు అవసరం లేదు. ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌లను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ దేశంలోని 400 వరకు ఉన్న మున్సిపాలిటీలలో పరిపాలన మరింత సమర్ధవంతంగా నిర్వహించడం సాధ్యపడుతుంది

***స్మార్ట్ సిటీలకు ఆధారం....***

దేశవ్యాప్తంగా అభివృద్ధి చేస్తున్న స్మార్ట్ నగరాలకు మేము అందించే ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌లు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తాయి. అదే విధంగా ప్రజలకు ఉపయుక్తమైన మౌలిక వసతుల కల్పనలో సైతం ఇవి ఉపయుక్తంగా నిలవనున్నాయి. ఓఎస్‌జిఈఓను 2014లో ప్రారంభించడం జరిగింది. దీనిద్వారా 22 ప్రాజెక్టులను నిర్వహించి, అందరికీ అందుబాటులో, వినియోగించుకునే విధంగా ఉంచడం జరిగింది. ఇవన్నీ అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తూ తీర్చిదిద్దినవే. ప్రపంచ వ్యాప్తంగా సంస్థకు శాఖలు ఉన్నాయి.

భారతదేశ శాఖ చాప్టర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేశాము. ఆంధ్రప్రదేశ్ శాఖను విశాఖపట్నం, ఆంధ్రవిశ్వవిద్యాలయం వేదికగా ప్రారంభించామన్నారు.

# రైల్వేజోన్ ఆశయం న్యాయ సమ్మతమైనదే

**విశాఖ కేంద్రాన్ని ఇచ్చి తీరాల్సిందే .. వాసుదేవ్ ఆచార్య సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు**



విశాఖ సిటీట విశాఖపట్నం కేంద్రంగా రైల్వేజోన్ ఏర్పాటుకు, విశాఖపట్నానికి అన్ని అర్హతలూ ఉన్నందున విశాఖకు రైల్వేజోన్ ఇచ్చి తీరాలని లేనట్లయితే పార్లమెంట్ లోపల, బయట పోరాటాన్ని ఉధృతం చేస్తామని సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షులు, 9సార్లు వరుసగా లోక్‌సభకు ఎన్నికైన వాసుదేవ్ ఆచార్య తెలిపారు.

సిఐటియు ఆలిండియా వర్కింగ్ కమిటీ సమావేశాలు విశాఖపట్నంలో నవంబర్ 1నుంచి 3 వరకు జరుగుతున్న సందర్భంగా హాజరైన వాసుదేవ్ ఆచార్య శనివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన పత్రికా విలేఖర్ల సమావేశంలో పలు విషయాలను వివరించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వనరుల కొరత చాలా ఎక్కువగా వుంటుంది కాబట్టి త్వరితగతిన రాష్ట్రం అభివృద్ధి చెందడానికి వీలుగా ప్రత్యేకహోదా, రైల్వేజోన్, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ఫ్యాకేజి తదితర అనేక అంశాలు పొందుపర్చబడ్డాయి. రాష్ట్రం ఏర్పడి నాలుగున్నర సంవత్సరాలైనా కేంద్ర బిజెపి ప్రభుత్వం విభజన చట్టంలోని హామీలు అమలుచేయలేదు. ప్రత్యేకహోదా ఇచ్చేదిలేదన్నారు. చివరకు విశాఖకు రైల్వేజోన్ కూడా ఇచ్చేదిలేదని ఇటీవల తెలిపారు. దేశంలో చిన్నచిన్న రాష్ట్రాలకు కూడా రైల్వేజోన్ వుంటుండగా అంతకన్నా ఎన్నో రెట్లు పెద్దదైన ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు జోన్ ఇవ్వరు? రాష్ట్రంలో మూడు రైల్వే డివిజన్లలో విశాఖపట్నం-భువనేశ్వర్ కేంద్రమైన ఈస్టుకోస్టు రైల్వేలోను, విజయవాడ-సికింద్రాబాద్ కేంద్రమైన దక్షిణమధ్య రైల్వేలోను, గుంతకల్-చెన్నై కేంద్రమైన సదరన్ రైల్వేలోనూ వున్నాయి. మూడు డివిజన్లు కలిపి విశాఖ కేంద్రంగా ఒక రైల్వేజోన్ ఏర్పాటుకు విశాఖపట్నంకు అన్ని అర్హతలు వున్నాయి. కావున రాష్ట్ర ప్రజల డిమాండ్ న్యాయసమ్మతమైనది. నాలుగు సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో వున్న మోడీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలన్నింటిని కార్పొరేట్లకు అమ్మేస్తోంది. రైల్వేలో 100శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడికి అనుమతించింది. 450 రైల్వే స్టేషన్లను ప్రైవేట్ వారికి లీజుకి ఇచ్చేస్తోంది. స్టేషన్లేగాకుండా ఆపరేషన్లను కూడా ప్రైవేట్ వారికి కట్టబెడుతోంది. దేశంలోని అన్ని స్టీల్‌ప్లాంట్లకు సొంతగనులు వుండగా విశాఖపట్నంకు మాత్రం సొంత గనులు కేటాయించకుండా యిబ్బందులు పెడుతోంది. హిందూస్థాన్ షిప్‌యార్డును రక్షణరంగంలో విలీనంచేసినా యుద్ధనౌకల ఆర్డర్లను రిలయన్స్‌కు కట్టబెడుతోంది. ధరలను పెంచుతున్న ప్రభుత్వం కనీసవేతనాన్ని మాత్రం పెంచడం లేదుసరికదా కార్మిక చట్టాలన్నింటిని యాజమాన్యాలకు అనుకూలంగా మార్చేస్తోంది. కాబట్టే ఈ వినాశకర విధానాలకు వ్యతిరేకంగా జనవరి 8,9 తేదీల్లో జరిగే 2 రోజుల దేశవ్యాప్త సమ్మె ద్వారా కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని ఆచార్య తెలిపారు.

ఈ సమావేశంలో పాల్గొన్న సిఐటియు ఎపి రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు మాట్లాడుతూ వాసుదేవ్ ఆచార్య 9 సార్లు వరుసగా లోక్‌సభకు ఎన్నికయ్యారని, రైల్వేతో సహా అనేక పార్లమెంటరీ కమిటీల్లో సభ్యులుగా, చైర్మన్‌గా వుండి దేశం కోసం, కార్మికుల కోసం తన వాణిని వినిపించారని, బిహెచ్‌పివిని బిహెచ్ఇఎల్‌లోను, షిప్‌యార్డును రక్షణ రంగంలో విలీనం కావడంలో ప్రముఖ పాత్ర వహించారని తెలిపారు. 10 కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు కలిసి ఇచ్చిన జనవరి 8, 9 తేదీల్లో జరిగే రెండు రోజుల సమ్మె పిలుపును విజయవంతం చేయడం కోసం అవసరమైన ప్రణాళికను రూపొందించుకోవడం కోసం సిఐటియు వర్కింగ్ కమిటీ సమావేశాలు విశాఖలో జరుగుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు గ్రేటర్ విశాఖ నగర ఉపాధ్యక్షులు జి.ఎస్.రాజేశ్వరరావు కూడా పాల్గొన్నారు.

## జగన్‌ను ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యం

పెద్దాపురం: వైఎస్ఆర్ సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయంగా పని చేయుచున్నామని, ఆయన ఆదేశాల అనుసారం, పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పెద్దాపురం కోఆర్డినేటర్ దవులూరి దొరబాబు వెంటే ఉంటామని పెద్దాపురం, సామర్లకోట పార్టీ నేతలు తీర్మానించారు. స్థానిక మెయిన్‌రోడ్డులోగల బాలాజీ అపార్ట్‌మెంట్‌లో రెండు మండలాల పార్టీ నేతలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నూతన కోఆర్డినేటర్ దవులూరి దొరబాబుతో కలిసి పని చేసి పార్టీని బలోపేతం చేయడానికి తమ వంతు కృషి చేయగలమని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి గౌరవనీయులు రాజశేఖర రెడ్డి ఆశయాలు నెరవేరడానికి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు జి. మురళి, నారాయణమూర్తి, మోరంపూడి శ్రీరంగనాయకులు, గవరసాని సూరిబాబు, తాటికొండ అచ్చిరాము, బంగారు కృష్ణ, సత్తిబాబు, నల్లల నాగేంద్ర బాబు, నరాలశెట్టి బాబ్జీరావు, మండపాక దొరబాబు, ఆకుల వీరబాబు, పి. వెంకటరావు, పల్లా శ్రీనివాస యాదవ్, కుండల ప్రసాద్, సింగన త్రిమూర్తులు, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరంగా దీపావళిని జరుపుకుందాం

**తిత్లీ తుఫాను బాధితులను ఆదుకుందాం...**

**మన దేశీయ ఆవుపేడతో చేసిన ప్రమిదలూ, మట్టి ప్రమిదలూ వినియోగిద్దాం**



విశాఖపట్నం: దివ్వెల పండుగ దీపావళిని దేశీయ ఆవుపేడతో చేసిన ప్రమ్మిదలలో దీపం వెలిగించడం ద్వారా, మట్టి ప్రమ్మిదలను వినియోగించడం ద్వారా ఆరోగ్యకరంగా నిర్వహించాలని డాక్టర్ ఎస్ విజయకుమార్ నేతృత్వంలోని పర్యావరణ మార్గదర్శి వైశాఖి ప్రజలను చైతన్యవంతులను చేస్తోంది. ఆవుపేడతో చేసిన ప్రమ్మిదలు కాలిపోవడం వల్ల వచ్చే పొగ మన వాతావరణంలో మనకు హాని చేసే దోమలనూ, ఇతరత్రా క్రిములను పారద్రోలుతాయి. కాబట్టి పర్యావరణ మార్గదర్శి వైశాఖి వీటిని వినియోగించడం శ్రేయస్కరమని ప్రజలను చైతన్య పరుస్తోంది. అలాగే మట్టి ప్రమ్మిదలను వినియోగించడం వల్ల సైతం పర్యావరణానికి హాని కలగదు. ఆ ప్రమ్మిదలు తిరిగి మట్టిలో కలసిపోతాయి కాబట్టి ఈ రెండింటినీ సంస్థ ప్రచారం చేస్తోంది.

"ఆరోగ్యకరంగా దీపావళిని జరుపుకుందాం. తిత్లీ తుఫాను బాధితులను ఆదుకుందాం" అని పిలుపునిస్తున్నారు సామాజిక వేత్త బొడ్డేటి జగత్ రావ్. ఈరోజు పర్యావరణ మార్గదర్శి వైశాఖి సంస్థ విశాఖపట్నంలోని టైకూన్ హోటల్ మేడమీద గల బిల్డర్స్ ఆసోసియేషన్ హాల్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ "భారతదేశంలో 'దీపావళి' పండుగ సమయం లోనే కాకుండా చావు, పుట్టుకలతో సహా ప్రతి చిన్న కార్యక్రమానికి బాణాసంచా కాల్చడం జరుగుతోంది. దీని వల్ల మన ఆరోగ్యం, మన చుట్టుపక్కల వారి ఆరోగ్యం పాడవుతోంది. అందుకే ఈ ఏడాది దీపావళి బాణాసంచా కొనే సొమ్ముతో బియ్యం, బట్టలు, టార్పాలిన్లు, తిత్లీ తుఫాను బాధితులకు అవసరమైన ఆర్థిక సహాయం నేరుగా వెళ్ళి కానీ, సమూహాలుగా కలసి వెళ్ళిగాని వారికి అందిస్తే వారంతా చాలా ఆనందిస్తారు. మన ఉత్తరాంధ్ర ప్రాంతంలోని ఉద్ధానం ప్రజలను మనమే ఆదుకుందాం" అని అన్నారు.

పర్యావరణ మార్గదర్శి వైశాఖి సంస్థ జాయింట్ సెక్రెటరీ పి.వి. శిరీష మాట్లాడుతూ "దీపావళి టపాసులు, బాణాసంచాలు మొదలగునవి ఉత్పన్నం చేసే శబ్దాలు వాటిపరిమాణం, సామర్ధ్యం బట్టి ఉంటాయి. సహజంగా మనిషి తట్టుకోగల శబ్దసామర్ధ్యం "60-80 డెసిబెల్స్" వరకూ ఉంటుంది. మరి శబ్ద సామర్ధ్యం ఈ స్థాయిని దాటితే, కర్ణభేరీపై వత్తిడి పెరిగి వినికిడి శక్తి తగ్గిపోతుంది. రక్తపోటు (బి.పి.) పెరుగుతుంది. చికాకు పుడుతుంది. మానసికాందోళన కలుగుతుంది. ఈ దీపావళి సామాగ్రిలలో ఉపయోగించే గంధకం వంటి పదార్థాలు కాలినపుడు, అనేక రకాల హానికర విషవాయువులు విడుదలై, మన గొంతు, కళ్ళు, ఊపిరితిత్తులు, మెదడుపై దుష్ప్రభావం కలిగిస్తాయి. ఈ పండుగ సందర్భవలో ఉపయోగించే ఇటువంటి వాటి వలన శబ్దకాలుష్యమే కాకుండా వాయుకాలుష్యం కూడా చాలా ఎక్కువ అవుతుంది. ఈ దుష్ప్రభావం మనుష్యుల పైనే కాకుండా మన పరిసర ప్రాంతాలలో నివసించే జంతువుల పైన, పక్షులపైన, చెట్లపైన (మొక్కల పై కూడా) కూడా తీవ్రంగా ఉంటుందని" అన్నారు.

మనం పండగ హడావుడిలో ఇటువంటి విషయాలను గమనించం. సమాజంలో తోటి సభ్యులకు అసౌకర్యాన్ని కలిగించకుండా ప్రకృతి వనరులకూ, పర్యావరణానికీ, జీవావరణానికీ హాని కలిగించకుండా వారి వారి కార్యక్రమాలను జరుపుకోవడం బాధ్యత కలిగిన పౌరులుగా వారి కనీస ధర్మమని గ్రహించగలరని మనవి. మరిన్ని వివరాలకు 8247340369, 7382420996, 7207835806 నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పర్యావరణ మార్గదర్శి వైశాఖి సంస్థ ప్రతినిధులు బి. దుర్గాదేవి, వి. లావణ్య, బి. ప్రవీణ, షషాంక్ కుమార్, జి. దేవిప్రసాద్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

# నవరత్నాలుతోనే రాష్ట్రాభివృద్ధి

**జగనన్నను సీఎంగా చూడాలి**

**ఇంటింటికీ గడప గడపకూ కార్యక్రమం**

**తూర్పు నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త వంశీకృష్ణ శీనివాస్**



విశాఖపట్నం: నవరత్నాలుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని విశాఖ పట్నం తూర్పు నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త వంశీకృష్ణ శీనివాస్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని 3వ వార్డు పరిధిలో విస్తృత పర్యటన చేసి ఆ వార్డు పరిధిలో గల సాలిపేట తదితర కొండ ప్రాంతాలను సందర్శించారు. అక్కడి ప్రజలతోమేకమై వారి సమస్యలు తెలుసుకున్నారు. జగన్మోహన్ రెడ్డి సీఎం అయితే ఆంధ్ర రాష్ట్రానికి ఒనగూరే ప్రయోజనాలను వివరించారు. ఇంతకుముందు వచ్చిన నేతలు వార్డు ప్రజల కష్టాలు తీరుస్తామని చెప్పి, సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన తరువాత ఓటరు సమస్యను గుర్తుంచుకొనక నిర్లక్ష్యం చేయడం మీకందరకూ తెలిసిందేనని స్థానికులకు చెప్పారు. జగనన్న సీఎం అయితే మాత్రం మీ సమస్యలు తప్పకుండా తీరుస్తారని హామీ ఇచ్చి గడప గడపకూ వెళ్లి నవరత్నాలు పథకం గురించి వివరిస్తూ ప్రతీ ఇంటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజల యొక్క సమస్యలను తెలుసుకుంటూ స్థానికంగా 10 సంవత్సరాలు నుండి స్వయంగా తాను తెలుసుకున్నానని, సమస్యలను తాను ఎమ్మెల్యే అయిన వెంటనే పరిష్కరిస్తానని వంశీకృష్ణ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. పర్యటనలో తన వెంట పతివాడ కనకరాజు, సురేష్ కుమార్, బుడుమూరి వినోద్, రమేష్, ఎటిఎం రాజు, నాగేశ్వరరావు, చల్లా రాజు, కనక రాజు బొట్ట, దూళి రఘు, అజాం ఆలీ, గొలగాని శ్రీనివాస్, శ్రీధర్, శివరామకృష్ణ, శేఖర్, నిజాముద్దీన్, పీలా ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు పెదపాడు విద్యార్థులు



శ్రీకాకుళం: రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు శ్రీకాకుళం మండలం పెదపాడు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుగ్గు కాసుల బాబు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం పెదపాడులో జిల్లాస్థాయి కుస్తీ పోటీ ఎంపికను జిల్లా కోచ్ గోవింద్ నిర్వహించారు. ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థినీ విద్యార్థులు నలుగురు వివిధ కేటగిరీల్లో ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఇప్పటి వరకు శ్రీకాకుళం జిల్లా క్రీడా చరిత్రలో తొలిసారిగా కుస్తీ పోటీలకు ఈ పాఠశాలకు చెందిన విద్యార్థినులు యామిని, శారద ఎంపిక కావడంపై గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఇదే విధంగా ఈ కుస్తీ పోటీల్లో ఇదే పాఠశాలలకు చెందిన సాయి, రామజోగులు ఎంపికయ్యారు. త్వరలో విజయవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో వారు పాల్గొంటారని చెప్పారు. కుస్తీ క్రీడాకారులకు విశాఖపట్నంకు చెందిన హార్ట్ స్పేర్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ అధినేత రమేష్ రూ. 11 వేలు విలువ చేసే క్రీడా కిట్లను అందజేశారు. వారు విజేతలై తిరిగి రావాలని ఆకాంక్షించారు. విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ కాసులబాబు, వ్యాయామ ఉపాధ్యాయుడు గుండాబాల మోహన్, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస రావు, సత్యవతి, పావని, అప్పల నాయుడు, ఝాన్సీ లక్ష్మి, సూర్యనారాయణ, సన్యాసినాయుడు, సురేష్ కుమార్, నీలిమ, రవిబాబు, క్రాఫ్ట్ బి త్రివేణి అభినందించారు. క్రీడాకారులు పోటీలకు వెళ్లేందుకు ఆర్థిక సాయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయుడు అందజేశారు.

# ఓపెన్ సోర్స్ జియోస్పేషియల్ ఇంజనీరింగ్‌పై సదస్సు

**ఒసాకా వర్సిటీ ఆచార్యులు డాక్టర్ వెంకటేష్ రాఘవన్**

ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్రవిశ్వవిద్యాలయం జియో ఇంజనీరింగ్ విభాగంలో ఓపెన్ సోర్స్ జియో స్పేసియల్ ఇంజీశ్రీనరింగ్ అంశంపై ఒక రోజు జాతీయ సదస్సును నిర్వహించారు. సదస్సుకు జపాన్‌లోని ఒసాకా సిటీ యూనివర్సిటీ ఆచార్యులు డాక్టర్ వెంకటేష్ రాఘవన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌లపై అవగాహన కల్పించారు. గూగుల్ వంటి ప్రముఖ సంస్థలు సైతం ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌లను వినియోగించడం జరుగుతోందన్నారు. ఓఎస్‌జిఇఓ లైవ్ అంశంపై ప్రసంగించారు. కార్యక్రమంలో ఓస్‌జిఈఓ ఇండియా కార్యదర్శి వి.రవికుమార్, సదస్సు కన్వీనర్ ఆచార్య పి.జగదీశ్వర రావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని, విభాగాధిపతి ఆచార్య జి.జయశంకర్, విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య కె.నాగేశ్వర రావు, ఆచార్య సి.హెచ్.వి.వి.ఎస్ భాస్కర రెడ్డి, డాక్టర్ ముకుంద రావు తదితరులు పాల్గొన్నారు. సదస్సులో 72 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం వీరికి సర్టిఫికేట్లను ప్రధానంచేశారు. ఓఎస్‌జిఇఓ ఏపి శాఖను ఏయూలో రాఘవన్ ప్రారంభించారు.

# సమగ్ర దర్యాప్తు చేయాలి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

**కాండ్రేగుల వెంకటరమణ**

విశాఖపట్నం: నిబంధనలకు విరుద్ధంగా జరిగిన సూపర్‌వైజర్ల నియామకం, సుప్రీంకోర్టు తీర్పు, ప్రభుత్వ ఉత్తర్వులకు భిన్నంగా తొమ్మిది మంది సూపర్‌వైజర్లను ప్రజా ప్రతినిధులకు పీఏలుగా నియమించడం వెనుక జరిగిన ఆర్థిక లావాదేవీలపై సమగ్ర దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పబ్లిక్ ఫోరం రాష్ట్ర కో-ఆర్డినేటర్, సమాచార హక్కు ఉద్యమకర్త కాండ్రేగుల వెంకటరమణ డిమాండ్ చేశారు. అక్రమంగా నియమితులైన పర్యవేక్షకులను ఆ పోస్టుల నుంచి తొలగించి మాతృసంస్థలకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. అధికార దుర్వినియోగానికి పాల్పడిన ప్రజా ప్రతినిధులను ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని అనుసరించి ఆ పదవుల నుంచి తొలగించాలని, వారు పొందిన అన్ని రకాలు ప్రయోజనాలకు విలువకట్టి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న వయోజన విద్యా శాఖ ఉద్యోగుల సేవలను ఇతర శాఖలకు ఉపయోగిస్తే ప్రభుత్వానికి శ్రేయస్కరమని వెంకటరమణ అభిప్రాయపడ్డారు. అనుభవం ఉన్న ఉపాధ్యాయులను మాతృసంస్థలో ఉంచకుండా బదిలీపై వయోజన విద్యా శాఖకు తీసుకువచ్చి కొత్తగా ఖాళీగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదమని ఆయన విమర్శించారు.

సాక్షర భారత్ కార్యక్రమం లేకపోయినా ఇంకా కొత్తగా సూపర్‌వైజర్ల పోస్టుల భర్తీకి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, ఈ ప్రయత్నాలను ప్రభుత్వం తక్షణం విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# రమాప్రసాద్‌కు సువర్ణ ఘంటాకంకణ, బహుముఖ ప్రజ్ఞాప్రపూర్ణ బిరుదు ప్రదానం

**సన్మానకర్త ఏపీ శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్**



విశాఖపట్నం: కవి, నటుడు, రచయిత, నాటక ప్రయోక్త ఆకాశవాణి దూరదర్శన్‌ల గుర్తింపుపొందిన బి హైగ్రేడ్ కళాకారుడు ఆధ్యాత్మికవేత్త, విద్యాధికుడు, వక్త, డిడియు కౌశల్ కేంద్రం ఆఫ్ యుజిసి కేంద్ర డైరెక్టర్, ఆదిభట్ల రమాప్రసాద్‌కు సువర్ణ ఘంటాకంకణ, బహుముఖ ప్రజ్ఞాప్రపూర్ణ బిరుదును నవంబర్ 4వ తేదీ ఆదివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రదానం చేయనున్నట్లు ఏపీ శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ పేర్కొన్నారు. వివిధ రంగాలలో రమాప్రసాద్ ప్రతిభకు,సమాజాభివృద్ధికి ఆయన చేస్తున్న అవిరళ కృషికి గుర్తింపుగా ఈ అవార్డు వరించినట్లు ప్రసాద్ పేర్కొన్నారు.

**DMK ITI (p)**
TRADES: Electrician & Fitter Scholorship for Eligible Candidates
Note: **అతి తక్కువ ఫీజులకు సీటు ఇవ్వబడును**
Sabbavaram, Visakhapatnam (Dt.) 531035
Contract: 83090 08289

**APOSS** (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్)
Direct: SSC & Inter (Any group) One Sitting pass Guarantee, DMK Junior College, Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

**SREE KUSUMA HARANATH COLLEGE OF EDUCTION (D.ED.,)**
2017-19 Batch సీట్లు అతి తక్కువ ఫీజులకు ( 1 సం. కలిసొచ్చును )
2017-19 Batch సీట్లు కూడా అతి తక్కువ ఫీజులకు ఇవ్వబడును.
Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

# నీతి, నిజాయితీకి మారు పేరు గొర్లె రామ్మూర్తినాయుడు

## రామ్మూర్తినాయుడు సంస్మరణ సభలో మంత్రి అయ్యన్నపాత్రుడు




రోలుగుంట : నీతి, నిజాయితీకి మారు పేరుగా మాజీ జెడ్పీ చైర్మన్ గొర్లె రామ్మూర్తినాయుడు నిలుస్తారని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. మండలంలోని కొమరవోలు గ్రామంలో గత నెల 14న అకాల మరణం చెందిన మాజీ జెడ్పీ చైర్మన్ రామ్మూర్తినాయుడు సంస్మరణ సభ నిర్వహించారు. మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జ్యోతి వెలిగించి సభను ప్రారంభించారు. రాజకీయాలకు విలువలు నేర్పిన వ్యక్తి అని, కొమరవోలు గ్రామానికి ఒక చరిత్ర ఉందని, వీరి కుటుంబం వలనే ఈ గ్రామం ఏర్పడి అభివృద్ధి చెందిందన్నారు. ఆయనకు గుర్తుగా గ్రామంలో ఏదో ఒక కార్యక్రమం చేపట్టామన్నారు. మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ ఏ పదవులపై ఆశ లేని వ్యక్తి రామ్మూర్తినాయుడు అన్నారు. ఆయనను చూస్తే మాజీ ఎమ్మెల్యే కృష్ణంనాయుడు గుర్తుకు వస్తారన్నారు.చైర్మన్ పదవీ కాలం అయిన తర్వాత మాడుగుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా చేద్దామని అనుకున్నా కానీ నాకు పదవీ కాంక్ష లేదని దీనితోనే సంతృప్తి చెందానన్నారు. ఇటువంటి నిజాయితీ గల నాయకులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాదె శ్రీనివాసులనాయుడు, ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు, మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, తైనాల విజయ్‌కుమార్, వైసిపి జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్, గోవాడ సుగర్ కర్మాగారం మాజీ చైర్మన్ దొండా కన్నబాబు, సిడిసి మాజీ చైర్మన్ దొండా రాంబాబు, రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ఈర్లె శ్రీరామ్మూర్తి, కవి నరసింహానాయుడు, రోలుగుంట మండల నాయకులు గండి సింహాద్రి, గుములూరు చంద్రమౌళి, మలసాల భాస్కరరావు పాల్గొన్నారు.

# కేదార్‌నాథ్‌లో భారీ మంచు వర్షం



డెహ్రాడూన్: ఉత్తరాది రాష్ట్రాల్లో మంచు వర్షం కురుస్తోంది. జమ్మూకశ్మీర్‌తో పాటు హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఇవాళ తొలకరి మంచు కురిసింది. శ్రీనగర్‌లో అనేక ప్రాంతాల్లో తొలకరి మంచు పలకరించింది. ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్‌లో కూడా భారీ స్థాయిలో మంచు కురిసింది. స్వల్ప స్థాయిలో భక్తులు కేదారీశ్వుడిని దర్శించుకున్నారు.

ఇక హిమాచల్‌లోని కులు, మనాలీలోనూ మంచు కురుస్తోంది.

అక్కడ కూడా మంచు వల్ల పర్యాటకులు ఇబ్బంది ఎదుర్కొన్నారు. పూంచ్ జిల్లాలోని మొఘల్ రోడ్డులో మంచు వల్ల చిక్కుకున్న 140 మందిని భారతీయ ఆర్మీ రక్షించింది. సురన్‌కోట్‌లోని ఆర్మీ క్యాంపునకు వాళ్లను తరలించారు.

# నిర్దేశించిన ప్రదేశాల్లోనే దీపావళి సామాన్లు విక్రయించాలి

## టౌన్ సిఐ సింహాద్రినాయుడు

నర్సీపట్నం : నిర్దేశించిన ప్రదేశాల్లోనే దీపావళి సామాన్లు విక్రయించుకోవాలని టౌన్ సిఐ ఎస్.సింహాద్రినాయుడు అన్నారు. శనివారం తహశీల్దార్‌తో కలిసి పెద్దచెరువు సమీపంలో ఉన్న స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అనుమతులు లేకుండా దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు.

పూర్తి బాధ్యతతో దుకాణాలను ఏర్పాటు చేస్తామన్నారు.

# కాంగ్రెస్ ఇంటింట ప్రచారం



తాళ్లరేవు : ముమ్మిడివరం నియోజక వర్గంలో తాళ్లరేవు మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలంటూ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ నాయకులు గంగిరెడ్డి త్రినాధరావు, కాశి లక్ష్మణస్వామి, మోపూరి శ్రీనివాస కిరణ్, పలువురు నాయకులు చొల్లంగిలో ప్రచారం నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమని, ప్రజలు కాంగ్రెస్‌కు ఓటువేస్తే ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లోను అభివృద్ధి సాధ్యమౌతుందంటూ ప్రచారాన్ని నిర్వహించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల వలన 20 సంవత్సరాలు వెనుకబడిపోయిందని, దీనికి ప్రధానంగా మోడీ ఏకపక్ష నిర్ణయాల వలనే ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు. దేశాన్ని పాలించే అర్హత బిజెపికి లేదని ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రచారానికి ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. చొల్లంగి, జి. హేమవరం, రాయిమెరక తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.

# తిత్లీ బాధితుల కోసం అండగా పివిఎస్ఎన్.రాజు




రావికమతం : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తిత్లీ తుపాన్ వలన తీవ్రంగా నష్టపోయిన శ్రీకాకుళం జిల్లా మందస మండలంలో గల గిరిజన గ్రామాలైన టిబూరు, సాబాకోట, మేఘమాలలో సుమారు 200 మంది కుటుంబాలకు రూ.1.75లక్షల విలువ చేసే బియ్యం, కందిపప్పు, ఉప్మా నూక, దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని చోడవరం నియోజకవర్గ జనసేన నాయకులు పివిఎస్ఎన్.రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కడ ప్రజల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ఇందులో ప్రభుత్వం వైఫల్యం పూర్తిగా కనిపిస్తుందన్నారు. ఇల్లు పూర్తిగా పాడైపోయాయన్నారు. వారికి ఇంకా చాలా సహాయం అవసరం ఉందన్నారు. పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తున్నామన్నారు. దీనిలో భాగంగా రాజన్న ఫౌండేషన్ ద్వారా పార్టీ పెద్దల అంగీకారంతో మేఘమాల గ్రామంను దత్తత తీసుకొనే ఆలోచన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాకు సహకరించిన మా టీమ్ సభ్యులకు, జనసేన పార్టీ కార్యకర్తలకు, ముఖ్యంగా మందస, పలాస మండల నాయకులు సంతోష్-పాండు, బల్లశ్రీనివాస్, పూర్ణచంద్రరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# చంద్రన్న బీమా పేదలకు దీమా

గొలుగొండ : చోద్యం గ్రామానికి చెందిన పోలోజు పార్వతి (50) నాలుగు రోజుల క్రితం సాధారణ మృతి చెందారు. దీంతో శనివారం మృతురాలి భర్త కన్నయ్యకు చంద్రన్న బీమా తక్షణ సాయం రూ.5వేలు మాజీ సర్పంచ్‌లు ఆదపురెడ్డి ప్రభాకర్, కొప్పోజు లక్ష్మీలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రన్న బీమా పేదలకు దీమా కల్పిస్తుందన్నారు.

యజమాని మరణాంతరం కుటుంబానికి బీమా సొమ్ము ఆర్థికంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దేవాడ శేషు వెలుగు బీమా మిత్ర వెంకటలక్ష్మి, సిఎ బండారు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లిజోన్‌లో రూ.100 కోట్లతో అభివృద్ధిపనులు

## కమిషనర్ హరినారాయణన్



అనకాపల్లి : జివియంసికి చెందిన అనకాపల్లిజోన్‌కు రూ.100 కోట్లతో అభివృద్ధి చేసినట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. జోన్‌లో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలలో శనివారం ఆయన శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణతో కలసి పాల్గొన్నారు.

తొలుత అంబేద్కర్ నగర్‌లో నిర్మించిన డ్రెయిన్లు, రోడ్లను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక మహిళలు త్రాగునీటి పైపులు సక్రమంగా లేవని, అమర్చాలని కోరగా అమృత్ పథకం క్రింద ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆనంతరమ కోట్ని వీధిలో రూ.48.50 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాలును ప్రారంభించారు. తదుపరి మూడవ వార్డు గాంధీనగర్ ఓల్డ్ మున్సిపల్ క్వార్టర్స్ స్థలంలో రు.2 కోట్లతో నిర్మించిన కళ్యాణమండపాన్ని ప్రారంభించారు. అనంతరం జోనల్ కార్యాలయం మొదటి అంతస్తు మరమ్మత్తులు, మొదటి అంతస్తు నిర్మాణానికి రూ.1.97 కోట్ల ఆంచనాలతో నిర్మించనున్న దానికి శంసుస్థాపన గావించారు.

పేద ప్రజలు కమ్యూనిటీ హాలు, కళ్యాణమండపాలను వినియోగించుకోవాలని సూచించారు. జోన్‌లో సంవత్సరానికి రూ.12 కోట్లతో 9950 మందికి ఎన్.టి.ఆర్ భరోసా ఫించన్లు అందజేస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా అనకాపల్లి సమగ్ర అభివృద్ధికి, సుందరంగా తీర్చిదిద్దడానికి కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు.

అనంతరం అనకాపల్లి సమస్యలపై సమీక్షిస్తూ అన్ని పనులను డిశంబరు చివరి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. అనకాపల్లిలోని 60 గోడలకు అందమైన మ్యూరల్ పెయింటింగ్స్, రూ.2.25 కోట్లతో 9 పార్కుల అభివృద్ధి, రూ.43 లక్షలతో సెంట్రల్ మీడియన్స్ అభివృద్ధి చేయాలని ఆదేశించారు. పర్యటనలో శాసనసభ్యులు పి.గోవింద సత్యనారాయణ, జోనల్ కమిషనర్ రాము, యస్.ఇ ప్రసాదరాజు, పల్లంరాజు, మళ్ళ సురేంద్ర, దాడి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఆరువేల గృహాల నిర్మాణం

- అర్హులందరికి పింఛన్లు, రేషన్‌కార్డులు, గృహాలు - 3000 గృహాలు పూర్తి - సంక్రాంతికి ప్రారంబోత్సవాలు
- అనకాపల్లి నియోజకవర్గంలో ఆదరణ-2 కు 7500 మంది ఎంపిక
- రూ.40 కోట్ల పనులు మంజూరు - నియోజకవర్గంలో 39 వేలమందికి పింఛన్లు
- రూ.26 కోట్లతో ఇంటింటికి అమృత్ ద్వారా త్రాగునీరు
- శాసనసభ్యులు పి.గోవింద సత్యనారాయణ



అనకాపల్లి : అనకాపల్లి సత్యనారాయణపురంలో పేదలకు శాశ్వతమైన, నాణ్యమైన ఆరువేల గృహాల నిర్మాణం జరుగుతున్నట్లు శాసనసభ్యులు పి.గోవిందసత్యనారాయణ పేర్కొన్నారు. జివియంసి కమిషనర్ హరినారాయణన్ తో పలు ప్రారంభోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాలలో శనివారమ ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతు అర్హులందరికి పింఛన్లు, రేషన్‌కార్డులు, గృహాలు మంజూరు చేయనున్నట్లు వివరించారు. నిర్మాణంలో నున్న ఆరువేల గృహాలలో 3 వేల గృహాలు పూర్తయ్యాయని సంక్రాంతి నాటికి గృహ ప్రవేశాలు చేస్తారని తెలిపారు. అనకాపల్లి నియోజకవర్గంలో ఆదరణ-2 కు 7500 మంది ఎంపికైనట్లు పేర్కొన్నారు.

రూ.40 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు మంజూరైనట్లు వెల్లడించారు. తననియోజకవర్గంలో 39 వేలమందికి పించన్లు అందజేస్తున్నట్లు తెలియజేశారు. అనకాపల్లి పట్టణంలో రూ.26 కోట్లతో అమృత్ పథకం క్రింద త్రాగునీరు, రహదారుల ఏర్పాటుకు నిధులు మంజూరైనట్లు వివరించారు. నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను 95 శాతం పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.

## ఆప్కాబ్ రుణం తీర్చమని

# ఆ రోజే మొత్తుకున్నాం

- రుణం తీర్చకపోవడం ఒక కుట్రలా ఉంది
- ఉద్యమం చేస్తేనే మాట వింటామంటే మళ్లీ సిద్ధం



అనకాపల్లి: తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ ఆప్కాబ్ నుంచి తీసుకున్న రుణాన్ని ఇంత వరకు చెల్లించకపోవడం రైతాంగం క్షమించలేని నేరమని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం అన్నారు. ఫ్యాక్టరీ ఆస్తులు వేలం వేసే ప్రక్రియలో భాగంగా అప్కాబ్ అధికారులు తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీకి వచ్చిన నేపథ్యంలో దానిని ఖండిస్తూ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీకి 30 కోట్ల 59 లక్షల 83 వేల రూపాయలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిన రోజే ముందుగా ప్రభుత్వ రంగ సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించాలనే డిమాండ్ ను జనసేన పార్టీ తరపున తాను తెరమీదకు తెచ్చిన విషయం గుర్తు చేశారు. ఆ బకాయిల చెల్లింపు తర్వాత మరో 30 కోట్ల రూపాయలను అదనంగా మంజూరు చేసి కార్మికుల జీతం బకాయిలతో పాటు కర్మాగారం నడవడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరితే ఆ విషయాన్ని ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన ఈ రోజు ఈ పరిస్థితి నెలకొందన్నారు. ఆప్కాబ్ వేలం వేసేది కేవలం ఆస్తులు కాదని, అనకాపల్లి చెరకు రైతుల ఆత్మ గౌరవాన్ని అని పాలకులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవిందు చేతకాని తనం వల్లే ఆప్కాబ్ అధికారులు సుగర్ ఫ్యాక్టరీకి రావడం జరిగిందన్నారు. సుగర్ ఫ్యాక్టరీకి నిధులు అవసరమైన సందర్భంలో ఇదే జనసేన పార్టీ విజయవాడలో ఉద్యమం చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిస్థితిని అర్థం చేసుకుని నిధులు మంజూరు చేశారన్నారు. కానీ స్థానిక ఎమ్మెల్యే పీలా గోవిందు ఫ్యాక్టరీ ఆస్తులు ఎలా అమ్మాలా అన్నట్టు వ్యవహరించడం బాధాకరమన్నారు. ఆస్తుల వేలాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఎలాగోలా వేలం జరిపిస్తే ఫ్యాక్టరీ ఆస్తులను తన వారికి కట్టబెట్టేలా ఎమ్మెల్యే పీలా యోచనలో ఉన్నట్లు ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఉద్యమం చేస్తేనే ఆవేదన అర్థం అవుతుందంటే ఈ విషయం పై కూడా ఉద్యమం చేస్తామని సీతారాం ఈ సందర్భంగా చెప్పారు.

# జీవీయంసీ 53వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గాజువాక: జీవీయంసీ 53వ వార్డులో వడ్లపూడి గణేశ్‌నగర్‌లో రహదారినిర్మాణపనులకు స్థానిక తెదేపా ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావు శంకుస్థాపన చేసారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని శంకు స్థాపన చేసారు.

ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సుమారు రూ. 35లక్షల ప్రభుత్వ నిధులతో ఈ నిర్మాణపనులను చేపట్టినట్లు తెలిపారు. త్వరితగతిన నిర్మాణపనులను పూర్తిచేసిన స్థానికులకు అందుబాటులోనికి తీసుకురావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బొండాజగన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సీమటపాకాయ హాస్య వల్లరి



అనకాపల్లి .... పట్టణంలో గౌరీ సేవా సంఘం మళ్ల జగన్నాధం కళ్యాణ మండపంలో ఆదివారం సీమటపాకాయ హాస్యవల్లరి కార్యక్రమం లాఫింగ్ క్లబ్ ఆద్వర్యంలో జరుగుతుందని, అధ్యక్షులు మళ్ల సురేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 6 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి హాస్యఅభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సినిమా చూపిస్తామామ, నేను లోకల్, హలోగురు ప్రేమ కోసమే చిత్రాలతో హేట్రిక్ సాదించిన ప్రముఖ సినీ దర్శకులు నక్కిన త్రినాధరావు (ఎన్టీఆర్) హాజరవుతున్నారన్నారు.

# రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి రూ.2375 కోట్లు మంజూరు

## రోడ్లు భవనాలశాఖా మంత్రి అయ్యన్న పాత్రుడు

నర్సీపట్నం : రాష్ట్రంలో వివిధ రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం రూ.2375 కోట్ల నిధులు రోడ్లు భవనాల శాఖకు మంజూరు చేశారని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు విధాలుగా ఉన్న రహదారులకు ఈ నిధులు వెచ్చించనున్నట్లు చెప్పారు. రూ.914 కోట్లతో 907 కిలో మీటర్ల రాష్ట్ర రహదారులు అభివృద్ధికి 128 పనులు, రూ.499 కోట్లతో 506 కి.మీ.ల జిల్లా ప్రధాన రహదారులు 114 పనులు చేపడతారని మిగిలిన రూ.368 కోట్ల 28 లక్షలతో గ్రామీణ ప్రాంతంలోని 22 రోడ్లు అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. రూ.119 కోట్లతో 150 కి.మీ.ల 22 బిటి రోడ్లు వేస్తామన్నారు. నాబార్డ్ కింద మంజూరైన రూ.483 కోట్లతో 595 కి.మీ.ల 150 రోడ్లను నిర్మించనున్నట్లు మంత్రి చెప్పారు. వీటితో 80శాతం రోడ్లు పూర్తిగా అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ నిధులను ఆర్థిక శాఖ ద్వారా మంజూరు చేయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

రహదారుల నిర్వహణకు కాంట్రాక్ట్:

రాష్ట్రంలోని 4,706 కి.మీ.ల రహదారుల నిర్వహణకు కాంట్రాక్ట్ కు ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. 5 సంవత్సరాలకు రూ. 1400 కోట్లు టెండర్లు పిలవడం జరిగిందన్నారు. ఆర్ అండ్‌బిశాఖ లో గ్యాంగ్‌మేన్ ఉద్యోగాలు రద్దు అయిన తర్వాత నిర్వహణ కష్టమైందని, ఇతర రాష్ట్రాల్లో అమలు అవుతున్న కాంట్రాక్టు పద్ధతిని ప్రయోగాత్మకంగా జిల్లాకు ఒక రోడ్డు చొప్పున రెండు సంవత్సరాలు అమలు చేసి పరిశీలించామన్నారు. ఫలితాలు ఆశాజనకంగా ఉండటంతో ఈ సంవత్సరం నుండి అన్ని రోడ్లకు కాంట్రాక్టులను పిలిచామన్నారు. మరమ్మత్తులు, గోతులను పూడ్చడం, ఇరువైపులా ఉన్న తుప్పలను తొలగించేందుకు ప్రతి వంద కిలోమీటర్లకు కాంట్రాక్టు ఉంటుందన్నారు. టెండర్లు రెండు మూడు రోజులలో పూర్తవుతాయని మంత్రి తెలియజేశారు. నియోజకవర్గంలోని గొలుగొండ మండలం చీడిగుమ్మల, మాకవరపాలెం మండలం లచ్చన్న పాలెం గ్రామాలలోని పురాతన దేవాలయాలను అభివ అద్ధి చేసేందుకు రూ.32 లక్షలు చొప్పున రూ.64 లక్షల నిధులు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు.

ఆధునిక బస్సు షెల్టర్‌ల నిర్మాణం:

నియోజకవర్గంలో బస్సు ప్రయాణికుల సౌకర్యార్థం ఆధునిక హంగులతో అందమైన ఆరు బస్సు షెల్టర్లు నియమిస్తున్నట్లు మంత్రి అయ్యన్న పాత్రుడు తెలిపారు. తాను అనంతపురం జిల్లా పర్యటనలో వీటిని చూసి నర్సీపట్నంలో ఏర్పాటు చేయాలని డిజైన్ రప్పించడం జరిగిందన్నారు. రూ. 8 లక్షల నిధులతో నర్సీపట్నం ఆర్టీసి బస్టాండ్ దగ్గర, జిల్లా కోర్టు వద్ద రూ.4 లక్షల చొప్పున షెల్టర్లు వెంటనే నిర్మిస్తామని చెప్పారు. అదేవిధంగా రూ 3 లక్షల విలువైన షెల్టర్లు తాండవ జంక్షన్, బలిఘట్టం, పెదబొడ్డేపల్లి, ఐదు రోడ్ల కూడలి వద్దా నిర్మించనున్నట్లు మంత్రి అయ్యన్న పాత్రుడు వెల్లడించారు.

# విజయభాను

## సంపాదకీయం

### ఆర్బీఐని బలహీనపర్చొద్దు

ఆర్బీఐ స్వయంప్రతిపత్తిని హరించడానికి కేంద్రం ప్రయత్నిస్తున్నదన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి, రిజర్వుబ్యాంకుకు మధ్య తలెత్తిన వివాదం ముదిరి రచ్చకెక్కడం అవాంఛనీయం. ప్రధాని మోదీకి, ఆ బ్యాంకు ఉన్నతాధికారులకు మధ్య చెలరేగిన వివాదాన్ని గమనించిన కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి, కాంగ్రెస్ నేత చిదంబరం రచ్చకెక్కకుండా, చర్చించుకోవలసిందిగా హితవు చెప్పవలసి వచ్చింది. ఆర్బీఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్‌పై ఒత్తిడి పెరుగుతున్నదని, ఆయన రాజీనామా చేసే ఆలోచనలో ఉన్నారని వార్తలు గుప్పుమంటున్న తరుణంలో ఆర్బీఐ డిప్యూటీ డైరెక్టర్ విరాల్ ఆచార్య కేంద్ర ప్రభుత్వానికి చేసిన హెచ్చరిక తీవ్రస్థాయిలో ఉన్నది. ప్రభుత్వాలు కేంద్రీయ బ్యాంకుల స్వతంత్రతను గౌరవించకపోతే, ఫైనాన్షియల్ మార్కెట్ల ప్రకోపానికి గురికావలిసి వస్తుందని, ఆర్థిక పరిస్థితి భగ్గుమంటుందని, నియంత్రణ సంస్థలను తొక్కిపెట్టినందుకు విచారించేరోజు వస్తుందని విరాల్ ఆచార్య ఇటీవల ఒక ప్రసంగంలో హెచ్చరించారు. ఆర్బీఐని బలహీనపరిస్తే దేశం అర్జెంటీనా మాదిరిగా మారుతుందని కూడా ఆందోళన వ్యక్తపరిచారు. ఈ హెచ్చరిక పట్ల కేంద్రం కూడా వెంటనే స్పందించింది. నియంత్రణ సంస్థలు (ఆర్బీఐ) సంప్రదాయ పోకడలు వదిలి సంబంధిత పక్షాలన్నిటినీ సంప్రదించాల్సి ఉంటుందని కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ వ్యాఖ్యానించారు. బ్యాంకుల మొండి బకాయిల బాధ్యతను ఆర్బీఐ మీదికి నెట్టి బదనాం చేసే ప్రయత్నం కూడా సాగుతున్నది. కానీ మన దేశంలో పబ్లిక్‌రంగ బ్యాంకులు రాజకీయ ఒత్తిళ్ళ మేర పనిచేస్తాయనేది తెలిసిందే. ఏదో ఒక కారణం చూపి ఆర్బీఐని పూర్తి చెప్పుచేతల్లో పెట్టుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనే అభిప్రాయం ఇప్పటికే ఏర్పడ్డది. కేంద్ర ప్రభుత్వానికి, ఆర్బీఐకి మధ్య విభేదాలకు అనేక కారణాలు చెబుతున్నారు. ఆర్బీఐ దగ్గర ఉన్న భారీ నగదు నిలువలను ప్రభుత్వం తరలించుకోవాలని చూస్తున్నదనేది ప్రధాన ఆరోపణ. క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడు వ్యవస్థ కుప్పకూలకుండా కాపాడటానికి ఆర్బీఐ దగ్గరి వ్యూహాత్మక నిలువలు పనికి వస్తాయి. అందువల్ల ఆర్బీఐ వీటిని వదులుకోదు. కానీ ఎన్డీయే ప్రభుత్వం ఎన్నికల సంవత్సరంలో తన ప్రాధాన్యాలకు అనుగుణంగా ఆర్బీఐ నిలువలను, ఎల్‌ఐసీ వంటి సంస్థల నగదును ఉపయోగించుకోవాలని ప్రయత్నిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అసాధారణంగా ఉంటున్నదనే విమర్శలు ఈ మధ్య బలంగా వినబడుతున్నాయి. ఉదాహరణకు గుజరాత్ స్టేట్ పెట్రోలియం కార్పొరేషన్ (జీఎస్‌పీసీ) వివాదాన్ని ఉదాహరణగా చెబుతున్నారు. రెండు వేల కోట్ల రూపాయల మేర బ్యాంకు బకాయిలు ఉన్న కంపెనీలు, 180 రోజుల్లో చెల్లింపులు జరుపనట్టయితే, దివాలా తీసినట్టుగా ప్రకటించాలని ఆర్బీ గత ఫిబ్రవరిలో సర్క్యులర్ జారీ చేసింది. అయితే కేంద్ర ప్రభుత్వం స్వయంగా ఆర్బీఐ సర్క్యులర్‌ను వ్యతిరేకిస్తూ న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలు చేయడం విమర్శలకు దారితీసింది. డెబ్బయి ఏండ్లలో కేంద్రం ఏనా డూ ఆర్బీఐకి వ్యతిరేకంగా కోర్టుకెక్కలేదు. జీఎస్‌పీసీ దివాలా తీసినట్టయితే తన ప్రతిష్ఠకు భం గం కలుగుతుందని భావించి, ప్రధాని మోదీ ఆర్బీఐ సర్క్యులర్‌ను వ్యతిరేకిస్తున్నారనే స్థాయిలో ఆరోపణలు వస్తున్నాయి. వడ్డీ రేటు విధానం, పేమెంట్ రెగ్యులేటరీ బోర్డును ఆర్బీఐ పరిధి నుంచి తప్పించాలని అనుకోవడం, మొండి బకాయిల ప్రక్షాళన మొదలైన పలు అంశాల్లో ప్రభుత్వానికి, ఆర్బీఐకి విభేదాలున్నాయి. ప్రధాని మోదీ వ్యవహార సరళి ఈ సందర్భంగా చర్చానీయాంశం అవుతున్నది. ఆయన అధికారానికి వచ్చినప్పటి నుంచి అంతర్జాతీయ ప్రఖ్యాతి ఉన్న ఆర్థికవేత్తలు ఎందుకు దూరం జరుగుతున్నారనే ప్రశ్న తలెత్తుతున్నది. నోబెల్ బహుమతి గ్రహీత అయిన అమర్త్యసేన్ నలంద విశ్వవిద్యాలయం చాన్సలర్‌గా రెండవ పర్యాయం కొనసాగడానికి నిరాకరించారు. ప్రముఖ ఆర్థికవేత్త రఘురామ్ రాజన్ కూడా ఆర్బీఐ గవర్నర్‌గా రెండవ పర్యాయం కొనసాగడానికి ఇష్టపడలేదు. నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ అరవింద్ పనగారియా కూడా అర్ధంతరంగా వెళ్లిపోయారు. ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణ్యం కూడా కొనసాగడానికి ఇష్టపడలేదు. ఇప్పు డు ఉర్జిత్ పటేల్‌కు అంపశయ్యపై పడుకున్నట్టుగా ఉన్నది. రిజర్వు బ్యాంక్ గవర్నర్ పూర్తి స్వతంత్రత కోరుకుంటున్నట్టుగా కొందరు చిత్రీకరిస్తున్నారు. ప్రధాని ఆర్థిక సలహా మండలి చైర్మన్ బిబేక్ దేబ్రాయ్ వ్యాఖ్యలు కూడా ఇదేవిధంగా ఉన్నాయి. ఆర్బీఐ పూర్తి స్వతంత్ర సంస్థ కాదు. ఏ కేంద్రీయ బ్యాంక్ కూడా పూర్తి స్వతంత్రమైనది కాదు.

## కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ కృషి : ఎమ్మెల్యే గీత



విజయనగరం : తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటూ, వారి సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మీసాల గీత, చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. శనివారం ఉదయం 10వ వార్డులో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణకు సభ్యత్వాన్ని ఎమ్మెల్యే మీసాల గీత అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీసాల గీత మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పార్టీ పనిచేస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీలో సభ్యత్వ నమోదు చేసుకున్న కార్యకర్తలను పార్టీ అన్నివిధాలుగా ఆదుకునేందుకు ఉచిత ప్రమాదభీమా సౌకర్యం కల్పిస్తుందన్నారు. గత పదేళ్లలో కార్యకర్తలకోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనన్నారు. మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమం కోసం ఒక వ్యవస్థనే ఏర్పాటుచేసిన ఘనత తెదేపాకే దక్కుతుందన్నారు. కార్యకర్తలను ఆదుకోవడంలో తెదేపా దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. కార్యకర్తల సంక్షేమం గురించి ఆలోచించని పార్టీలు భవిష్యత్‌లో మనుగడ సాగించలేవన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు డా.వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ కార్యకర్తల కష్టసుఖాల్లో అండగా ఉంటూ వారి సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ నిరంతరం ఆలోచిస్తూ అనేక ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ముత్యాలరావు, సీనియర్ నాయకులు విజ్జపు ప్రసాద్, ఉండ్రాళ్ల వెంకటప్పారావు, పార్టీ ఉపాధ్యక్షుడు తోలాపి మోహనరావు, వార్డు కౌన్సిలర్ ఉండ్రాళ్ల వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పోయిన ఎకె 47ను స్వాధీనం:జిల్లా ఎస్పీ పాలరాజ్



విజయనగరం: జిల్లాలో డెంకాడ పోలీసు స్టేషను పరిధిలో ఇటీవల చోరీకి గురైన ఎకె 47ను స్వాధీనం చేసుకొని, చోరీకి పాల్పడిన ఇద్దరు నేరస్థులును అరెస్టు చేసి, రిమాండుకు తరలించామని జిల్లా ఎస్పీ జి. పాలరాజు, శనివారం నాడు తెలిపారు. డెంకాడ మండలం నాతవలస జం॥ వద్ద టోల్‌గేట్ వద్ద గత నెల 12, 13తుదీల్లో రాత్రి విశ్రాంతి తీసుకుంటున్న లారీ కంటైనరు కేబిన్‌లో ఒక బ్యాగులోగల ఎకె 47తో సహా, మ్యాగ్జెన్‌తో సహా 30 తూటాలు, జత జంగిల్ షూస్, ఒక జత సివిల్ షూస్, టి. షర్టులు, ప్యాంటులు, లోవర్స్ ,సెల్ ఫోనును నేరస్థులు (ఎ-1) సంజూరాం సింధూ (ఎ-2) నగేష్ సింధూ అనే పార్థీ గ్యాంగు సభ్యులను అరెస్టు చేసి, వారి నుండి ఎకె 47, ఆరు తూటాలు, రాయి కట్టిన ఒక జంగిల్ షూ, నాలుగు సెల్ ఫోనులు మరియు కాల్చిన ఒక సెల్ ఫోనును స్వాధీనం చేసుకున్నామని పాలరాజు వెల్లడించారు హైదరాబాద్ నుండి ఈ.సి.ఐ.ఎల్. నుండి ఎన్నికల్ మెటీరియల్‌ను తీసుకొని వచ్చేందుకు ఒడిస్సా రాష్ట్రం డెంఖనాల్ జిల్లా నుండి అభిమన్యు సాహు అనే రిజర్వు కానిస్టేబులు మరికొంత మంది నియమించ బడ్డారు. ఎన్నికల్ మెటీరియల్‌ను తీసుకొని వచ్చే సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొద్దిమంది పోలీసులు నియమించబడి, వారికి ఒక్కొక్క ఎకె 47 ఆయుధాన్ని అప్పగించడమైనది. వీరంతా ఎన్నికలమెటిరీయల్‌ను ఆరు కంటైనర్లులో తీసుకొని వెళ్తూ తే. 11 ది డెంకాడ మండలం నాతవలస జం॥క్షన్‌కు చేరుకున్నారు. రాత్రి 01:30 గం॥ల నుండి ఉదయం 05:00 గం॥ల వరకు లారీలో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు లారీలో బ్యాగుతోగల ఎకె 47 ఆయుధాన్ని దొంగిలించుకొనిపోయినట్లుగా ఇచ్చిన ఫిర్యాదుపై డెంకాడ పోలీసులు క్రైం నంబరు. 153/2018 సెక్షను 380 ఐ.పి.సి.గా కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినారు.ఈ కేసును ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించిన జిల్లా పోలీసుశాఖ బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు, దర్యాప్తును చేపట్టింది. పోయిన ఎకె 47 అసాంఘిక శక్తులకు దొరికితే మరి కొంచెం ఎక్కువ ప్రమాదం పొంచి ఉందన్న కారణంతో దర్యాప్తును వేగవంతం చేసారు. విచారణలో అనేక మందిని విచారించిన పోలీసులకు లభించిన కీలక సమాచారం మేరకు నాతవలస జం॥ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనాల తనిఖీల్లోఅనుమానస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, సోదాలు నిర్వహించి, విచారణ చేపట్టారు.విచారణలో వారు తమ పేర్లు (పా1) సంజూరాం సింధూ (25 సం॥లు) (పా2) నగేష్ సింధూగా వెల్లడించారు. తాముమహారాష్ట్రకు చెందిన వారమని, బ్రతుకు తెరువు నిమిత్తం వలస వచ్చి, ప్రస్తుతం ఎ. రావివలస వద్ద టెంటులు వేసుకొని నివసిస్తున్నట్లుగా తెలిపారు. జాతీయ రహదారిపై ఆగివున్న వాహనాలలో దొంగతనాలకు పాల్పడుతుంటామని,గత నెల 12, 13తేదీల్లో రాత్రి నాతవలస జం॥ వద్ద ఆగివున్న కంటైనరు లారీలో చేరీకి పాల్పడినట్లుగా అంగీకించారు. వారిని పూర్తి స్థాయి విచారణ చేపట్టి, వారి నుండి ఎకె 47 ఆయుధాన్ని, ఆరు తూటాలను, రాయి కట్టినఒక జంగిల్ షూ, నాలుగు సెల్ ఫోనులు మరియు కాలిపోయిన మరో సెల్ ఫోనును స్వాధీనం చేసుకున్నారు. నిందితులు నేరాన్ని అంగీకరించడంతో రిమాండుకు తరలిస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ జి. పాలరాజు వెల్లడించారు. నేరస్థులులో పా1 మహారాష్ట్రకు పా2 గుజరాత్ రాష్ట్రకు చెందినవారు. ఇద్దరూ పార్ధీ కులంకు చెందినవారు మరియు బంధువులు. వారి తాతలు, తండ్రులు నాగ్‌పూర్ వార్ధాలను కలిపే జాతీయ విజయనగరం జిల్లా డెంకాడ పోలీసు స్టేషను పరిధిలో ఇటీవల చోరీకి గురైన ఎకె 47ను స్వాధీనం చేసుకొని, చోరీకి పాల్పడిన ఇద్దరు నేరస్థులును అరెస్టు చేసి, రిమాండుకు తరలించామని జిల్లా ఎస్పీ జి. పాలరాజు తెలిపారు.ఈ కేసులో క్రియాశీలకంగా పనిచేసి, దొంగిలింపబడిన ఎకె 47ను స్వాధీనం చేసుకోవడంలోను,

నేరస్థులను అరెస్టు చేయుటకు కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ జి. పాలరాజు అభినందించి,

వార్కి రూ॥ 25 వేలును జిల్లా ఎస్పీ జి. పాలరాజు ప్రకటించారు.



## నిఘా వారోత్సవాలలో ఉద్యోగుల ప్రతిజ్ఞ

విజయనగరం: కేంద్ర విజిలెన్స్ కమీషన్ ఆదేశాలు మేరకు విజయనగరం విద్యుత్ శాఖ భవన్‌లో విజిలెన్స్ వారోత్సవాలునిర్వహించినట్లు నిఘా మరియు విద్యుత్‌చౌర్య నిరోధక సి.ఐ శ్రీ పి.రమణ తెలిపారు. ఈ వారోత్సవాలలో భాగంగా తే 02.11.2018 దిన శుక్రవారం విద్యుత్ భవన్ నందు విజయగరం సర్కిల్ ఎస్.ఈ వై.విష్ణు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగినది. ఉద్యోగులందరిని ఉద్దేశించి విజిలెన్స్ వారోత్సవాల ప్రాముఖ్యతను గూర్చి వివరించడం జరిగింది.

ప్రతి ఉద్యోగి విధిగా స్వీయనియంత్రణ పాటించాలని, అవినీతి లేనిభారతదేశం కొరకు పాటుపడాలని పేర్కొనడం జరిగింది. ఈ సందర్భముగా ఉద్యోగులందరిచేత నిఘా మరియు విద్యుత్ చౌర్య నిరోధక విభాగం సి.ఐ పి.రమణ గారు ప్రతిజ్ఞ చేయించడమైనది.

ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు ఆయిన డి.ఈ/టెక్నికల్ పి.వెంకటేశ్వరరావు, ఎస్.ఎ.ఓ/ సిఓ జి.వెంకటరాజు, పిఓ/సిఓ వి.దుర్గాప్రసాద్, ఎడిఈ/సివిల్, శ్రీ సిహెచ్.పట్టాబి రామయ్య, ఎడిఈ/కమర్షియల్ జి.గోపాలరావు నాయుడు ఎఓ/ఎక్స్‌పెండేచర్‌ఎస్.సుజాత, ఎఓ/రెవిన్యూ ఆర్.జగన్నాథ రెడ్డి మరియు ఇతర విద్యుత్ అదికారులు, నిఘా మరియు విద్యుత్ చౌర్య నిరోధక విభాగం ఎస్.ఐ.లు సి.హెచ్.నరసిం గరావు, ఎస్.ధనుంజయరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## 29న ఉచిత హెూమియో వైద్యశిబిరం

విజయనగరం: ఎలయన్స్‌క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-105 ఆధ్వర్యంలో స్వైన్ ఫ్లూ రాకుండా ముందు జాగ్రత్తగా ప్రముఖ హెూమియో వైద్యులు డాక్టర్ గాడి ప్రసాద్ సహకారంతో 29వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు స్థానిక రహదారులుభవనాల అతిథి గృహం సమీపంలో గల రైతుబజార్‌లో ఉచితంగా హెూమియో మందులను పంపిణీ చేయనున్నామని క్లబ్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా మహానారాయణ సేవ



విశాఖపట్నం: అక్కయ్య పాలెం భగవాన్ శ్రీ సత్యసాయి సేవాఆర్గనై జేషన్ అక్కయ్యపాలెం భజన మండలి వారు స్వామివారి 93వ జన్మదిన వేడుకలు సందర్భంగా శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి మహానారాయణ సేవ కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 500 మంది నారాయణులు మరియు 100 మందికి పైగా భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదమును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పి.మోహనరావు, రైల్వే ఏరియా కన్వీనర్ నారాయణులకు స్వామివారి ఫోటో మరియు విభూది ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమాలను అక్కయ్యపాలెం భజన మండలి బి.విజయ్‌కుమార్, కన్వీనర్ మరియు గ్రూప్‌లీడర్ విశ్వేశ్వరరావు, బి.కుసుమ, ఎన్.రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది.

## ఘనంగా టీడీపీ సభ్యత్వ నమోదు



శ్రీకాకుళం : శ్రీకాకుళం నగర కార్పొరేషన్ లో 24వ డివిజన్‌లో ఎస్‌బీఐ కాలనీలో మన తెలుగుదేశం పార్టీ పండగ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మాదారపు యూత్ ఆద్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని గౌరవ స్థానిక ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి , ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యులుగా జాయిన్ అవ్వడానికి యువత ముందుకు రావడం శుభ పరిణామం అని, గౌరవముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రానికి చేస్తున్న అభివృద్ధిపై వారి నమ్మకానికి ఇది నిదర్శనం అని అలాగే జాతీయ టీడీపీ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేశ్ బాబు పార్టీ కార్య సంక్షేమం కోసం వారి కుటుంబాలకు ఆర్థిక భోరోసా కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేశారు.

## నవరత్నాలు తోనే రాష్ట్రభివృద్ధి



విశాఖపట్నం: వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంటింటికీ నవరత్నాలు హామీలు ప్రచార కార్యక్రమం లో భాగంగా శనివారం 31వ వార్డు రైల్వే న్యూకోలని బజార్ రోడ్డు రామాలయం వీది ఏరియాలో విశాఖ ఉత్తర నియోజకవర్గశీ సమన్వయకర్త శ్రీ కె.కె.రాజు పర్యటించి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రవేశ పుట్టబోయే నవరత్నాలు పథకాలు గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో 31 వార్డు అధ్యక్షుడు షేఖ్ జుబెర్, మాజీ కార్పొరేటర్ సేనాపతి.అప్పారావు తుళ్ళి.చంద్ర శేఖర్ , రేయి.వెంకటరమణ షేఖ్.బాబ్జీ నాంభాల.ఈశ్వరరావు , రాయుడు శ్రీను ,గంగా మహేష్ ,హరిపట్నాయక్ , అక్బర్ నాగమణి, బి.బి జాన్ , బి.సూర్యనారాయణ ,భ్రమ్మజి , కె.చిన్నా , ఎస్.స్వామి ,అయినింటి రవికుమార్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భీమా పంపిణి



భీమునిపట్నం: భీమిలి డివిజన్ 26వ వార్డు వలందపేట లో మరణించిన కోనాడ నరసింహులు (34) కి ఇతని తమ్ముడు మరియు నామిని అయినటువంటి కోనాడ చిన్నారావుకి తక్షణ సహాయం గా ఐదు వేలు భీమిలి డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు అందజేసారు. ఈ సంధర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరి ఇంట్లో జనన మరణాలు అనేవి సహజమని కానీ పేదవారి కుటుంబంలో ఇలాంటి సంఘటనలు వచ్చేటప్పుడు దహనసంస్కారం ఖర్చులకు కూడా డబ్బులులేని పరిస్థితి వస్తుందని అన్నారు .అలాగే కుటుంబాన్ని పోషించే వ్యక్తి మరణిస్తే ఆకుటుంభం వీదిన పడుతుందని, అందుకోసం ఆకుటుంబాన్ని ఆదుకోవాలనే దృఢ సంకల్పంతో మరియు కుటుంబానికి మానసిక స్థైర్యాన్ని నింపాలని ఈ పథకం ను సి.ఎం.చంద్రబాబు నాయుడు పెట్టారని గంటా నూకరాజు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు కోనాడ నారాయణరావు, కోలా అప్పారావు, పోతురాజు, కోనాడ కనకరాజు, మాజీ కౌన్సిలర్ సాదూరావు తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరావు, మారోజు సంజీవకుమార్, గిడుతూరి శ్రీనివాసరావు, ఊళ్ళ దుర్గారావు, గూడుపు రాజు, చంద్రన్న బీమామిత్ర పోతిన వెంకట లక్మి తదితరులు పాల్గొన్నారు.

## వ్యభిచారం నిర్వహిస్తున్న భార్యాభర్తలు అరెస్ట్

భీమునిపట్నం: తగరపువలస కొత్తపేట లో వ్యభిచారం నిర్వహిస్తున్న భార్యాభర్తలను భీమిలి పోలీసులు అరెస్టు చేశారు. భీమిలి సి.ఐ బాలసూర్యారావు ఇచ్చిన వివరాల ప్రకారం కొత్తపేటకు చెందిన భార్యాభర్తలైన ఆకిరి సంతోష్ కుమార్, చిన్నారి లు గత కొంత కాలం గా భోగాపురం రెడ్డి కంచరపాలెం కు చెందిన బాలికతో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆబాలిక ఇంటి వద్ద నుంచి కొద్ది రోజుల క్రితం భీమిలి వచ్చి బీచ్ లో తిరుగుతూ ఉండడంతో ఈమె ను గుర్తించి న వారు ఈమెతో వ్యభిచారం చేయోస్తున్నట్లు చెప్పారు. ఆ బాలిక అనుమానాస్పదంగా తగరపువలస బైపాస్ రోడ్డుపై అర్ధరాత్రి తిరుగుతూ ఉండడం గమనించి ప్రశ్నించగా అసలు కథ బయటకు వచ్చినట్లు తెలిపారు.

## విహారి యాత్రలకు ఆర్.టి.సి ప్రత్యేక ప్యాకేజ్

భీమునిపట్నం: కార్తీకమాసంలో పికినిక్ లకు విహారయాత్రలకు వెళ్లే వారికి ప్రత్యేక ప్యాకేజ్ అమలుచేస్తున్నట్లు వాల్తేరు డిపో మేనేజేర్ గంగాదర్ తెలిపారు.విశాఖ లో ఆర్.కె.బీచ్. కైలాస్ గిరి,జూపార్క్ ,భీమిలి గోకార్డింగ్,తొట్లకొండ, ఋషి కొండ, యారాడ బీచ్, దేవీపురం, అరకు,బొర్రా గుహలు ,చాపరాయి, పాడేరు మోదకొండమ్మ గుడి,లంబసింగి,తాటిపూడి,తదితర ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు ఆయన తెలిపారు.ప్యాకేజ్ కావలిసిన వారికి అతి తక్కవ ధరలకే వారు కోరిన ప్రాంతాల నుండి అద్దె ప్రాతిపధకన బస్సులను ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు.అలాగే పంచ రామక్షేత్రాలైన ద్రాక్షారామం, సామర్లకోట,అమరావతి, భీమవరం,పాలకొల్లు ఆలయాలకు తీసుకొని వెళ్లేనిమిత్తం టికెట్ పెద్దలకు 1200 లు,పిల్లలకు 900 లు, సినియర్ సిటిజన్లకు వెయ్యి రూపాయలు లని వాల్తేరు డిపో మేనేజేర్ గంగాదర్ వివరించారు.ఇంకా సమాచారం కొరకు ఈ ఫోన్ నెంబరు లను సంప్రదించాలని 7382913422, 7382918412 కోరారు.

## రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

### ఉచితంగా కళ్ళ జోళ్ళు ...మందులు పంపిణీ



కాకినాడ: కాకినాడ రామకృష్ణరావుపేట రెడ్డి సంక్షేమ సంఘం కాకినాడ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. రామకృష్ణరావుపేట లోని మదర్ థెరిసా నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ శిబిరంలో చెవి, ముక్కు ,గొంతు వైద్య నిపుణులు సత్తి వీరెడ్డి జనరల్ ఎంఎస్, వైద్యనిపుణులు చంద్రారెడ్డి, ప్రసూతి వైద్య నిపుణురాలు శ్రీదేవి దంత వైద్యనిపుణులు ఉమా మహేశ్వర్ రెడ్డి, ఎముకలు వైద్య నిపుణులు సత్తి వెంకట రెడ్డి సర్జన్,కే.రామానంద రెడ్డి చర్మవ్యాధుల నిపుణులు వెంకటరెడ్డి, నేత్ర వైద్య నిపుణులు సత్యనారాయణ రెడ్డి తదితరులు ప్రజలకు వైద్య సేవలు అందించారు.నేత్ర వైద్యనిపుణులు సత్యనారాయణ శిబిరానికి అధిక సంఖ్యలో కంటి వైద్యపరీక్ష కోసం ప్రజలు బారులు తీరారు. వీరందరొఇకీ వైద్యులు చక్కని వైద్య సూచనలిస్తూ అవసవమైన వార్కి బోయి అజయ్ రెడ్డి సమకూర్చిన కళ్ళజోళు ృఉచితంగా అందించారు.అలాగే వివిధ రకాల మందులు ఉచితంగా పంపిణీ చేసారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు కర్రిత్రినాధ్ రెడ్డి,కాకినాడ అధ్యక్షుడు కర్రి అచ్చుతరామారెడ్డి, కార్యదర్శిమేడపాటి రామారెడ్డి ,కోశాధికారి బోయి అజయ్‌రెడ్డి, చిరంజీవిరెడ్డి, మాచారెడ్డి ,రవిరెడ్డి,నాగిరెడ్డి,కెపి.రెడ్డి, యోగివేమన మందిరం రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు కార్యక్రమంలో సహకరించారు.

## రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు కుసర్లపూడి విద్యార్థులు

రోలుగుంట: కుసర్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 1న మాకవరపాలెంలో జరిగిన జిల్లా స్థాయి సిఎం కప్ బేస్‌బాల్ పోటీల్లో విజేతగా నిలవడంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు.

## టీడీపీ సభ్యులను పునరుద్దరించుకున్న మంత్రి కుటుంబీకులు



నర్సీపట్నం: తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని శనివారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుతో పాటు కుటుంబ సభ్యులు పునరుద్దరించుకున్నారు. మంత్రి సతీమణి పద్మావతి, తనయుడు విజయ్, రాజేష్‌లు సభ్యత్వాలను పునరుద్దరించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న టిడిపి సభ్యత్వానికి మరో 10 శాతం అదనంగా చేయాలనే ఆలోచనతో సభ్యత్వం ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్రంలో కోటి సభ్యత్వాల నమోదే లక్ష్యంగా నిర్ణయించామన్నారు.

## క్రీడల ద్వారానే మానసిక ఉత్సాహం

### ఎమ్మెల్యే పంచకర్ల

యలమంచిలి రూరల్: క్రీడల ద్వారా మానసిక ఉత్సాహం వస్తుందని యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. శనివారం యలమంచిలి పట్టణంలో గల రాజీవ్ క్రీడా మైదానంలో జిల్లా స్థాయి సీఎం కప్ హాకీ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ యలమంచిలికి రాష్ట్రంలోనే హాకీ క్రీడకు మంచి గుర్తింపు ఉందన్నారు. రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయికి వెళ్లి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారన్నారు. క్రీడాకారులను అన్ని విధాలా ఆదుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొఠారు సాంబ, మండల పార్టీ అధ్యక్షులు కాండ్రకోట చిరంజీవి, స్కూల్ కమిటీ చైర్మన్ నగిరెడ్డి కాసులు, వ్యాయామ ఉపాధ్యాయులు బహీరుద్దిన్, గోపినాధ్, ప్రసన్నకుమారి, ఇందిరా,మూర్తి, ప్రధానోపాధ్యాయులు మళ్ల వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ దృష్టికి లేటరైట్ సమస్య

నాతవరం: మండలంలో సరుగుడు పంచాయతీకి లేటరైట్ తవ్వకాల ద్వారా రానున్న మినరల్ డెవలప్‌మెంట్ ఫండ్ రూ.3కోట్ల వచ్చేలా చూడాలని భద్రాచలం మాజీ ఎంపి మేరీ విజయ్‌కుమారి సోదరుడు దుంపా వరప్రసాద్ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌ను కోరారు. విజయవాడలో ట్రైన్‌లో ఆయనను కలిసి సరుగుడులో లేటరైట్ తవ్వకాల వల్ల ఎదురయ్యే సమస్యలు వివరించారు. గత నాలుగేళ్లుగా ఇక్కడ వేలాది కోట్ల రూపాయలు విలువైన లేటరైట్‌ను అమాయక గిరిజనులకు తప్పుడు హామీలు ఇచ్చి తవ్వుకు పోతున్నట్లు ఆరోపించారు. సరుగుడు పంచాయతీకి రావాల్సిన మూడు కోట్ల ఎండిఎఫ్ నిధులు నేటికి చెల్లించలేదని వివరించారు.

## శతక సాహిత్యానికి వెలుగు "మహాకవి కూచిమంచి కవిత్వం"

### డాక్టర్- పోచినపెద్ది



అమలాపురం,: మహాకవి కూచిమంచి వేంకటశాస్త్రి కవిత్వం భూమిలో నుంచి వచ్చిన ఒక నీటి ధార వంటిదని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ పోచిన పెద్ద కామ సత్యనారాయణ అన్నారు.అమలాపురం 'తెలుగు భారతి' సాహిత్య,సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కూచిమంచివారి అగ్రహారం కామాక్షి పీఠ ప్రవన మందిరంలో మహాకవి కూచిమంచి వేంకటశాస్త్రి కవితాసు మార్చన సభ జరిగింది. సభకు డాక్టర్ పోచినపెద్ది అధ్యక్షత వహించారు.ఈసందర్భవగా ఆయన మాట్లాడుతూ శివకేశవ భేధం చూపని మహాకవి శంకరశాస్త్రి అని ఇద్దరిపైన &భ్రీఏపేమతో శ్రీచంద్రమౌళీశ్వర శతకం ,శ్రీ వెంకటేశ్వర శతకం రచించి శతక సాహిత్యంలో తనదైన భక్తి ముద్రవేసుకున్నారని ఆయన అన్నారు.సభను విద్యావేత్త గుళ్లపల్లి ప్రభాకరఫణి రాజా ప్రారంభిస్తూ కవిద్వం చెప్పగం గొప్ప వరమని బావించిన వెంకటశాస్త్రి తెలుగు సాహిత్యంలో అనేక గ్రంధాలు రచించి భక్తకవిగా పాఠకులు హృదయాల్లో నిలిచారన్నారు. కోనసీమలోని మహాకవులను నేటితరానికి పరిచయం చేస్తున్న'తెలుగు భారతి'సంస్థసేవలను ఆయన కొనియాడారు.సంస్కృతాంధ్రా పండితులు తేజో మూర్తులు వి.వి.యస్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ శతక సాహిత్యంలో ప్రతిభగల కవి వేంకటశాస్త్రి అని కొనియాడారు.పీఠాధిపతి కామేశమహర్షి వక్తలను అభినందించారు.సభలో పండింతులను కూచిమంచి వెంకటరాజు శాలువాలతో ఘనంగా సన్మానించారు.'శతవాధాని' జానదుర్గా మల్లికార్జునరావు ,డాక్టర్ శ్రీపాద రామకృష్ణ, సీనియర్ జర్నలిస్టు బి.యస్.రాజు లు ప్రసంగించారు.ఈకార్యక్రమంలో కూచిమంచి రాంబాబు,పేరి లక్ష్మీనరసింహం,భూపతిరాజు నతీష్‌వర్మ,ఎన్.ఆర్.ఎన్.కోల్లూరి,చక్కా సత్యనారాయణ మూర్తి,నల్లా నరసింహమూర్తి, బి.వి.వి. సత్యనారాయణ మూర్తి,అంకెం రంగారావు,ఆకోండి కృష్ణశాస్త్రి,పారుపూడి కృష్ణశాస్త్రి,గరెమెళ్ళ శేషగిరిరావు,తోపల్లి ప్రభకరం, వి.వి. గురునాధరాజు తదితరులు పాల్గొన్నారు.

## డెంటల్ డాక్టర్స్ కు సర్టిఫికెట్ పంపిణి



భీమునిపట్నం: అనీల్ నీరు కొండ డెంటల్ సైన్సస్ మొదటి బ్యాచ్ ఫస్ట్ గ్రాడ్యుయేషన్ డే నీరుకొండ వీరరాఘవయ్య ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ వైస్ చైర్మన్ వి. కేశవరావు మాట్లాడుతూ డెంటల్ ఐదు ఏళ్ళు పూర్తి చేసిన సందర్భంగా ముందు గా డెంటిస్ట్ లకు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ డాక్టర్ తన వృత్తి పట్ల అంకిత భావం కలిగి ఉండాల ని అన్నారు. డాక్టర్ పేషెంట్ల తో స్నేహంగా మెలగాలని తెలిపారు. లాయర్లు, జర్నలిస్ట్, అకౌంటెంట్ తదితర రంగాల్లో ఉన్నప్పటికీ మెడికల్ రంగం చాలా గొప్పదని, పంటి డాక్టర్లు అయిన మీరు పేషంట్ల దగ్గర భయం కలిగించే విధంగా మాట్లాడకూడదని అన్నారు. పేషెంట్ కి త్వరలోనే నయం అవుతుందని భరోసా ఇవ్వాలని అప్పుడే వారికి మనమీద నమ్మకం కలుగుతుందని అన్నారు . విశిష్ట అతిధి రాజమండ్రి జి.ఎస్.ఎల్ డెంటల్ కాలేజి ప్రిన్సిపాల్ గంటా సునీల్ మాట్లాడుతూ డాక్టర్లు దగ్గర కు పేషంట్ లు వచ్చినప్పుడు వారిని అసహ్యంగా చూడకుండా నవ్వుతూ ట్రీట్మెంట్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనీల్ నీరుకొండ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ నీరుకొండ బి.ఆర్. ప్రసాద్, ఎన్.ఆర్.ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ కల్పనా సుబ్రహ్మణ్యం, అనీల్ నీరు కొండ ఆసుపత్రిమెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.ఎస్ కృష్ణమ్మ , అనీల్ నీరు కొండ డెంటల్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఎస్ రాజు తదితరులు మాట్లాడారు. అనంతరం 100మంది డెంటిస్ట్ డాక్టర్లు కు సర్టిఫికెట్ లను అంద జేశారు.

## నియంత కేంద్రంకు బుద్ది చెప్పేందుకే రాహుల్‌ని కలిసారు : బోళ్ళ



అమలాపురం : రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటూ, నియంతలా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వంకు బుద్ధి చెప్పేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు జాతీయస్థాయి ప్రధాన ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీని కలిశారని జిల్లా తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి బోళ్ళ వెంకట రమణ అన్నారు. రాహుల్ గాంధీ-చంద్రబాబు కలయికతో ప్రధాని మోదీ, బీజేపీ జాతీయాధ్యక్షుడు అమిత్ షా వణికిపోతున్నారని చెప్పుకొచ్చారు. చంద్రబాబు నిర్ణయాన్ని అన్ని పార్టీలు సమర్థిస్తున్నాయని తెలిపారు. రాజకీయ అనివార్యత కారణంగా కాంగ్రెస్‌తో చేతులు కలిపామన్నారు.కోడి కత్తిపై జాతీయస్థాయిలో రచ్చ చేస్తున్న వైసీపీ అధినేత జగన్.. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ప్రధానిని పల్లెత్తు మాట కూడా ఎందుకు అనలేదని, అన్యాయం జరిగితే ప్రశ్నిస్తానన్ని జనసేన అధినేత పవన్ కల్యాణ్.. ఢిల్లీ పెద్దలను ఎందుకు నిలదీయలేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రతిపక్ష నేతలుగా జగన్, పవన్ అవసరమా అని అన్నారు. తెలుగుదేశం పార్టీ మూలాలకు, సిద్ధాంతాలకు కట్టుబడి దేశంలోని బిజెపి యేతర పార్టీలను కలుపుకొని దేశానికి మార్గదర్శిగా ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవహరిస్తున్నారని బోళ్ళ అన్నారు.

## భవన నిర్మాణరంగ కార్మికులు వృత్తి నైపుణ్యాలు పెంచుకోవాలి : గళ్లా



అమలాపురం : భవన నిర్మాణ రంగ కార్మికుల నైపుణ్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం న్యాక్ ద్వారా శిక్షణ ఇస్తూ ఉత్తీర్ణులైన వారికి నిర్మాణ రంగంలో ఉపాధి కల్పించి వారి జీవితాల్లో ఆర్థిక, వృత్తి పరంగా భరోసా కల్పిస్తుందని రాష్ట్ర టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి గళ్లా రాము అన్నారు. శనివారం అమలాపురంలోని న్యాక్ కార్యాలయంలో శిక్షణ పొందుతున్న కార్మికులను రాము కలిసారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాము మాట్లాడుతూ న్యాక్ చైర్మన్‌గా సిఎం చంద్రబాబు భవన నిర్మాణరంగ కార్మిక సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. నిర్మాణరంగ కార్మికులు మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తి నైపుణ్యం పెంచుకోవడానికి ముందుకు వచ్చి న్యాక్ సంస్థను ఉపయోగించుకోవాలని కోరారు. జిల్లాలో 7,051 మందికి శిక్షణ కోసం రూ.2కోట్ల 31లక్షల 31వేల 328 ఖర్చు చేసినట్లు తెలిపారు. అక్టోబర్ 26 నుంచి 1,205 మంది తూర్పుగోదావరి, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లోని 22 కేంద్రాల్లో శిక్షణ పొందారన్నారు. జిల్లాలో అమలాపురం, పెద్దాపురం కేంద్రాల్లో శిక్షణ జరుగుతున్నట్లు చెప్పారు. అమలాపురంలో ఎలక్ట్రికల్, పేయింటింగ్ కార్మికులు 56 మందికి శిక్షణ ఇస్తున్నామన్నారు. ఒక్కొక్కరికి శిక్షణ నిమిత్తం 15రోజులకు రూ.11,500 ఖర్చు చేస్తున్నామన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక సహాయ కార్మిక శాఖాధికారిణి బి.బాలత్రిపురసుందరి మాట్లాడుతూ నిర్మాణరంగ కార్మికులంతా న్యాక్ శిక్షణ పొంది ఆర్థికంగా ఎదగాలని కోరారు. సంక్షేమ మండలిలో సభ్యులు చేరి ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలన్నారు. రూ.110 చెల్లించి ఐదు సంవత్సరాల సభ్యత్వం పొందాలన్నారు. న్యాక్ శిక్షణ కేంద్రం ఇన్‌చార్జ్ ఎన్.తాతారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో న్యాక్ ఉపాధ్యాయులు ఐ.ప్రసాద్‌రెడ్డి, పివిడి.ప్రవీణ్, కెవి.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ఉపాధ్యాయులందరూ ఓటర్లుగా నమోదు

### జిల్లా రెవెన్యూ అధికారి సి. చంద్రశేఖర రెడ్డి



నర్సీపట్నం: అర్హత గల ప్రతి ఉపాధ్యాయులను ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో ఓటరుగా నమోదు చేయాలని సహాయ ఎన్నికల అధికారి అయిన జిల్లా రెవెన్యూ అధికారి సి.చంద్రశేఖర రెడ్డి ఏఈఆర్‌ఓలను ఆదేశించారు. శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషను రూపొందించిన నిబంధనలను తుచ తప్పక అనుసరించాలన్నారు. ఏ నిబంధన అయినా నేరుగా పై అధికారుల నుండి అందాలని, వాట్సాప్ మొదలైన వాటిలో బట్వాడా అయ్యే సమాచారాన్ని గుర్తించవద్దన్నారు. అనర్హులెవరూ నమోదు కాకుండా జాగ్రత్త వహించాలన్నారు. శాసన మండల నియోజకవర్గ ఓటర్ల జాబితా ఏమో మారుతూ ఉంటుందని గమనించాలన్నారు. 2012 అక్టోబరు 30వ తేదీ నుండి 2018 నవంబరు 1వ తేదీ వరకు నియోజకవర్గ పరిధిలో నివాసముంటూ మూడు సంవత్సరముల కాలం పనిచేసిన ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల నుండి డిగ్రీ కళాశాల ఉపన్యాసకుల వరకు అర్హులేనని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో కాకుండా ప్రైవేటు విద్యా సంస్థలలో పనిచేస్తూ ఈపీఎఫ్, జిపిఎఫ్ చందా కడుతున్న ఉపాధ్యాయు లందరూ అర్హులేనన్నారు. ఫారం 19 ద్వారా అవసరమైన ధ్రువ పత్రాలతో వాస్తు అందించడం ద్వారా లేదా ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. నవంబరు 6వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని 2019 జనవరి 1వ తేదీన ముసాయిదా జాబితా తయారుచేస్తారు అన్నారు జనవరి 31వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారని, ఫిబ్రవరి 20వ తేదీన తుది జాబితా జరుగుతుందని వివరించారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఆ సంస్థ యొక్క ఉపాధ్యాయుడు లేదా ప్రధానాచార్యులు ధ అవీకరణతో చేసుకోవాలని, ప్రైవేటు విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి, ప్రాంతీయ ఇంటర్మీడియేట్ అధికారి, జిల్లా వఅత్తి విద్యాధికారి, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ల ద్రువీకరణతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మూడు జిల్లాలకు సంబంధించి సుమారు 50 వేల దరఖాస్తులు రావచ్చని చెప్పారు. వీలైనంతవరకు వాస్తును సేకరించే సమయంలోనే సరి చూడాలన్నారు. నిబంధనలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అధికారులు అడిగిన సందేహాలకు సమాధానం ఇస్తూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న డాక్యుమెం ట్‌ని ఇచ్చినప్పుడు తీసుకోవాలన్నారు. సంస్థ యొక్క ప్రధాన అధికారి ఆ సంస్థ కు సంబంధించి మొత్తం దరఖాస్తులను ఇచ్చినట్లయితే స్వీకరించవచ్చని, మరి ఎవరు పిచ్చినా సేకరించిన అవసరం లేదని వివరించారు. గత ఆరు సంవత్సరముల లో మూడు సంవత్సరములు ఉపాధ్యాయునిగా పనిచేసి రమణ చేసినవారు, వారు వేరే ఉద్యోగం చేస్తున్నప్పటికీ అర్హులే అన్నారు. ఈ సమావేశంలో రెవిన్యూ డివిజనల్ అధికారి విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ ఎన్నికల శాఖ పర్యవేక్షకులు బివి.సూర్యనారాయణ మూర్తి, డివిజన్లోని ఓటర్ల నమోదు అధికారులైన తాసిల్దార్ లు ఎంపీడీవోలు ఎంఈఓలు ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## కోతుల నుంచి పంటలను కాపాడాలి

రావికమతం: కోతుల బెడద నుంచి పంటలను కాపాడాలని కొత్తకోట గ్రామానికి చెందిన రైతులు వేడుకుంటున్నారు. ఒక వైపు వర్షాభావ పరిస్థితులు..మరో వైపు కోతుల బెడద వల్ల పంటలు నాశనమవుతున్నాయన్నారు. తక్షణమే వాటి నుంచి రక్షణ కల్పించకపోతే తమకు జీవనోపాధి ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చెరకు, వరి, అరటి, కొబ్బరి తదితర పంటలను కోతులు పూర్తిగా నాశనం చేశాయన్నారు. ఈ విషయమై ఐదేళ్లుగా అధికారులకు వినతులు ఇస్తున్నా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా స్పందించాలని తహశీల్దాం రమాదేవికి వినతిపత్రం అందజేశారు.

## ఘనంగా ప్రారంభమైన జీవీకే ఫ్యాషన్ పార్క్



కాకినాడ: కాకినాడలో జీవీకే ఫ్యాషన్ పార్క్ సినీతారలు పాయల్ రాజ్‌పుత్...విశ్వంత్‌లు ప్రారంభించారు. ప్రతిష్టాత్మక వస్త్రదుకాణం ప్రారంభోత్సవానికి విచ్చేయడం ఎంతో ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నటి పాయల్ రాజ్‌పుత్ మాట్లాడుతూ మగువలు మెచ్చేఅందమైన డ్రస్‌లు, చీరలు,తదితర వస్త్రాలు ఎంతో ఆకర్షనీయంగా ఉన్నాయన్నారు. ఉప ముఖ్యమంత్రి,హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప , కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి, మేయర్ సుంకర పావని తిరుమల కుమార్, తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడునున్న దొరబాబు, ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి,సతీష్ రెడ్డి ,కార్పొరేటరు బలువూరి రామకృష్ణ,నల్లబిల్లి సుజాత,బిజెపి సాయి,బాదం బాలకృష్ణ,గుల్లపూడి బాజ్జి,నగరంలోని పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. జీవీకే షోరూమ్ డైరెక్టర్ కృష్ణమూరి ప్రారంభోత్సవం సందర్భంగా కిడ్స్,లేడీస్,జంట్స్ వేర్ లపై ప్రత్యేక డిస్కౌంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు.

## మురికివాడల్లోని ప్రజలకు
# స్వైన్‌ఫ్లూపై అవగాహన కల్పించాలి
## జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్




విశాఖపట్నం: జివి ఎంసి పరిధిలోని మురికివాడల్లో నివసించే సుమారు 3 లక్షల 50 వేల మందికి స్వైన్ ఫ్లూ పై అవగాహన కల్పించాలని స్లమ్ ఫెడరేషన్ రిసోర్స్ పర్సన్స్‌ను, యూ సి డి సిబ్బందిని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ కోరారు. శనివారం ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టర్ అంబేద్కర్ అసెంబ్లీ హాల్లో స్లమ్ ఫెడరేషన్ రిసోర్స్ పర్సన్స్ కు మరియు యూ సి డి సిబ్బందికి స్వైన్ ఫ్లూ పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్వైన్ ఫ్లూ

కేసులు ఒక్కొక్కటిగా బయటపడు తున్నాయన్నారు. స్వైన్ఫూ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కలిగిస్తే ఈ వ్యాధి వ్యాప్తిని నియంత్రించవచ్చు అన్నారు. జీవీఎంసీ పరిధిలో సుమారు 5 లక్షల కుటుంబాలు నివసిస్తున్నారని, వీరందరి కి స్వైన్ ఫ్లూ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించామన్నారు.

క్షేత్రస్థాయిలో ఈ ప్రణాళికను విజయవంతంగా అమలు చేసేందుకు స్లమ్ ఫెడరేషన్ సభ్యులు మరియు యుసిడి సిబ్బంది సహకరించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. స్వైన్ ఫ్లూ వ్యాధి లక్షణాలు మరియు ఏ విధంగా వ్యాప్తి చెందుతుందో అనే విషయాలపై సమగ్ర అవగాహన పెంచుకుని క్షేత్రస్థాయిలో ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను ప్రతి ఇంటికి చేరేలా చూడాలన్నారు.

జిల్లాలో 12 స్వైన్ ఫ్లూ స్క్రీనింగ్ సెంటర్లను ఏర్పాటు చేశామని, ఏ మాత్రం వ్యాధి లక్షణాలు కనిపించిన దగ్గర్లోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులో వెంటనే సంప్రదించే లా ప్రజలను చైతన్య పరచాలన్నారు. జీవీఎంసీ పరిధిలో స్వైన్ ఫ్లూ వ్యాప్తిని నియంత్రించేందుకు ప్రజల్లో సమగ్ర అవగాహన కల్పించాలని

# విద్యార్థులకు అవినీతిపై అవగాహన

పరవాడః విద్యార్థులు పోటీతత్వాన్ని పెంపొదించడంతో పాటు అవినీతిపై అవగాహన కల్పించేందుకు ఈ పోటీలు దోహద పడుతున్నాయని పరవాడ (బాలుర) హైస్కూల్ కమిటిచైర్మన్ పైలహరేష్ అన్నారు.జాతీయ నిఘా వారోత్సవాల్లో బాగంగాపరవాడ అపన ఇండేన్ గ్యాస్ ఎజన్సీ అద్వర్యంలో విద్యార్థులుకు డ్రాయింగ్ ,క్వీజ్ పోటీలును నిర్వహించారు. విజేతలుకు శనివారము బహుమతులును అందజేసారు.అనంతరము స్కూల్ కమిటి చైర్మన్ హరేష్ మాట్లడుతూ అవినీతి రహిత సమాజ స్థాపనలో విద్యార్థులు పాత్ర అదికంగావుండాలని అన్నారు.ప్రస్తుతము ప్రతి ఒక్కరూ అవినీతి రూపుమాపలని ప్రసారాలు గుప్పిస్తున్నారుతప్ప అచారణ మాత్రముకావడము లేదు అని అవేదన వ్యక్తము చేసారు.చేయిచేయి కలిపి అవినీతిని భూతాన్ని తరిమికోట్టేందుకు యువత ముందుకు రావాలిని పిలుపునిచ్చారు. అపనఇండేన్ గ్యాస్ ఏజన్సీస్ పర్యవేక్షకులు గుడివాడ లతీష్ బాబు మాట్లడుతూ నిరుపేద విద్యార్థుల సంక్షేమానికి పూర్తి సహయ సహకారులు అందిస్తా మని అన్నారు.

అపన ఇండేన్ గ్యాస్ సేవలును ప్రతిఒక్కరూ సద్వినియోగము చేసికోవాలని అన్నారు. ప్రదానోపాద్యయులు అప్పారావు అద్యక్షతను జరిగిన కార్యక్రమంలో మేనజర్ ఆకిరి నర్సింగ్ రావు, బొండా శ్రీను, చిన్నా, రాము, లక్ష్మి తథితరులు పోల్గోన్నారు.

# విదేశీ భాషలపై గీతంలో సర్టిఫికేట్ కోర్సులు

సాగర్‌నగర్ :గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల గీతం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ లోని భాషా అద్యయన కేంద్రం ఆధ్వర్యంలో విదేశీ భాషలు ఫ్రెంచ్, జర్మన్, స్పానిష్‌లపై స్వల్ప కాలిక సర్టిఫికేట్ కోర్సులు నిర్వహిస్తున్నట్లు స్కూల్ డైరక్టర్ డాక్టర్ బి.నళిని తెలిపారు. ఉన్నత విద్యాకోసం ఆయా దేశాలకు వెళ్ళాలనుకునే వారికి, విదేశీ భాషల పట్ల ఆసక్తి గల వారికి 3 నెలల కాలవ్యవధి గల ఈ సర్టిఫికేట్ కోర్సులు ఉపకరిస్తాయన్నారు.కోర్సులో ప్రవేశం పొందే వారకి స్టడీమెటీరియల్‌ను ఉచితంగా అందిస్తామన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 15 వ తేదీ నుంచి తరగతులు ప్రారంభిస్తామన్నారు. ఆసక్తి గలవారు నవంబర్ 30వ తేదీలోగా గీతం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ లో (0891- 2840317) సంప్రదించాల్సిందిగా సూచించారు.



పరవాడ:విద్యార్థులు పోటీతత్వాన్ని పెంపొదించడంతో పాటు అవినీతిపై అవగాహన కల్పించేందుకు ఈపోటీలు దోహదపడుతున్నాయని పరవాడ(బాలుర) హైస్కూల్ కమిటిచైర్మన్ పైలహరేష్ అన్నారు.జాతీయ నిఘా వారోత్సవాల్లో బాగంగాపరవాడ అపన ఇండేన్ గ్యాస్ ఎజన్సీ అద్వర్యంలో విద్యార్థులుకు డ్రాయింగ్ ,క్వీజ్ పోటీలును నిర్వహించారు. విజేతలుకు శనివారము బహుమతులును అందజేసారు.అనంతరము స్కూల్ కమిటి చైర్మన్ హరేష్ మాట్లడుతూ అవినీతి రహిత సమాజస్థాపనలో విద్యార్థులు పాత్ర అదికంగావుండాలని అన్నారు. అపన ఇండేన్ గ్యాస్ ఏజన్సీస్ పర్యవేక్షకులు గుడివాడ లతీష్ బాబు మాట్లడుతూ నిరుపేద విద్యార్థుల సంక్షేమానికిపూర్తి సహయసహకారులు అందిస్తామని అన్నారు.



# పేదవారికి అండగా టిడిపి

పరవాడ: నిరుపేదవాళ్ళుకు అండగా తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ముందే వుంటుందని స్థానిక ఎమ్మేల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. శనివారము పైల హర్షతకు ముఖ్యమంత్రి సహయనిది నుండి అరవై వేల రూపాయిలును మంజూరు అయ్యింది.

ఈచెక్కును అమె తండ్రి పైల బార్గవ్ కు స్థానిక శాసనసభ్యుడు బండారు సత్యనారాయణమూర్తి శనివారము అందజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రదానకార్యదర్శి పైల రామచంద్రరావు, జన్మభూమి కమిటి మెంబర్ రెడ్డి శ్రీనువాసురావు తథితరులు పోల్గొన్నారు.

# ప్రజా సమస్యల్లో 1 టౌన్

## అభివృద్ధికి నోచుకోని దక్షిణం
## హామీలకే పరిమితమైన పాలకుల మాటలు
## దక్షిణాభివృద్ధి వైఎస్‌ఆర్ సీపీతోనే సాధ్యం
## గడప గడపకూ నవరత్నాలు కార్యక్రమంలో డా. పీవీఆర్



విశాఖ సిటీ :తాము అధికారంలోకి వస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని హామీలిచ్చిన నేతల మాటలు కేవలం నీటిమూటలుగానే మిగిలిపోయాయని, అభివృద్ధిని పక్కనపెడితే ప్రజా సమస్యల్లో 'వన్' టౌన్‌గా దక్షిణ నియోజకవర్గం మిగిలిపోయిందని వైఎస్‌ఆర్ సీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి ఎద్దేవా చేశారు. జగనన్నకు తోడుగా రావాలి జగన్.. కావాలి జగన్ కార్యక్రమంలో భాగంగా గడపగడపకూ నవరత్నాలు కార్యక్రమాన్ని శనివారం దక్షిణ నియోజకవర్గంలోని 20వ వార్డులో వార్డు అధ్యక్షుడు పీతల వాసు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దక్షిణ నియోజకవర్గ వైఎస్‌ఆర్ సీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి ముఖ్య అతిధిగా హాజరై వార్డులోని బూత్ నెంబర్లు 185, 192, 200 వెంకటపతిరాజునగర్, ఆంధోని నగర్ ఏరియాలలో గడపగడపకూ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, రాబోయే రోజుల్లో జగనన్న అధికారంలోకి వస్తే ప్రజా సంబంధిత సంక్షేమ కార్యక్రమాలైన నవరత్నాల వలన ప్రజలు అన్ని విధాలా లబ్ధిపొందుతారని ప్రజలకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి మాట్లాడుతూ రాజులు మారినా, రాజ్యాలు పోయినా చారిత్రక ఆనవాళ్లుగా మిగిలిపోయిన ప్రాచీన ప్రాంతమైన 'వన్‌టౌన్'లో ప్రజా సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని, ముఖ్యంగా ఈ ప్రాంతంలో ప్రజలు కాలుష్యం బారినపడి అనేక వ్యాధులకు గురౌతున్నారని, స్థానికులు అనారోగ్యంతోపాటు దీర్ఘవ్యాధుల బారినపడుతున్నా, వారిని పట్టించుకునే నాధుడు కరవౌతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు స్వచ్ఛందంగా తమ సమస్యలను విన్నవించుకుంటుంటే మనస్సు హృదయవిదారకంగా మారుతోందని ఆయన అన్నారు. కనీస వసతులకు నోచుకోని పాతనగరం ఇంకా పాతబడిపోతోందని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్న నాటి నేతలు ఎక్కడా కానరావడం లేదని, అందుకే విశాఖ నగరం విచారకర నగరంగా మారుతోందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నాడు నెలకొల్పిన డ్రైనేజీ వ్యవస్థలే నేడు కూడా ఉండడంతో ఎక్కడికక్కడ పూడికలుతో నిండిపోయి మురుగునీటి పారుదల సౌకర్యం లేక కుళ్లుకంపు కొడుతోందని, పెరుగుతున్న జనాభా, నగర విస్తీర్ణమును దృష్టిలో పెట్టుకుని డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించవలసినదిగా ప్రజలు తన పర్యటనలో విన్నవించుకున్నట్లు పేర్కొన్నారు. మహానేత స్వర్గీయ డా. వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో నగరాభివృద్ధికి ఎంతో పాటుపడ్డారని, ఆయన మరణానంతరం అధికారాన్ని చేపట్టిన 'పసుపు' పెద్దలు ప్రజా సంక్షేమాన్ని మరిచి స్వప్రయోజనాల కోసమే రాజకీయాలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ఆ మహానేత రాజన్న రాజ్యం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, రాజన్న బిడ్డ జగనన్నను ముఖ్యమంత్రిని చేసిన నాడే మళ్లీ రామరాజ్యం సిద్ధిస్తుందని ఆయన అన్నారు. తాను వైద్య వృత్తిలో సుదీర్ఘకాలం పాటు విశాఖ ప్రజలకు ముఖ్యంగా తీరప్రాంతంలో ఉన్న ప్రజలకు తన సేవలనందించానని, ప్రజల కష్ట సుఖాలను గుర్తెరిగిన వాడినని, ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన వాడినని, జననేత జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు మరింత మెరుగైన వసుతులు కల్పించి సేవచేసేందుకే మీముందుకు వచ్చానని, తనను ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్‌ఆర్ సీపీ అధికార ప్రతినిధి జాన్ వెస్లె, నగర మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరి, సిటీ అధికార ప్రతినిధి గుత్తుల నాగభూషణం, పార్లమెంటరీ జిల్లా సెక్రటరీ అడపా శివ, జాయింట్ సెక్రటరీ మహేష్, పార్లమెంటరీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ తమ్మినేని శ్రీనివాస్, వార్డు మహిళా ప్రెసిడెంట్ నీలాపు లక్ష్మి, వెంకట రమణ, బోని దేవ, బొండాడ వెంకటరావు, వార్డు యూత్ ప్రెసిడెంట్ కోరాడ సురేష్, ఆకుల శ్యామ్, డొప్పా సూరిబాబు, ఇల్లిపిల్లి శ్రీను, ఆర్. కిరణ్, సింగపల్లి ఉమామహేష్, బొడ్డు ధనరాజ్, వడ్డాది శివ, బుల్లేటి రవి, రమణ, రోహిత్, త్రిమూర్తులు మరియు అధిక సంఖ్యలో మహిళలు, వైఎస్‌ఆర్ సీపీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





నగరం నడిబొడ్డున టర్నర్ చౌల్ట్రీలో విశాఖ పుస్తక మహోత్సవాన్ని ప్రారంభిస్తున్న నగర డీసీపీ దామోదర్. చిత్రంలో విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మానం ఆంజనేయులు, జిల్లా విద్యా శాఖాధికారి లింగేశ్వర రెడ్డి, విశాలాంధ్ర మేనేజర్ మనోహర్ నాయుడు, విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ రాజు తదితరులున్నారు.





గ్రేటర్ విశాఖ 15వ వార్డు ఎరుకమాంబ కోవెల వద్ద డయాలసిస్ బాధితులు ముగ్గురికి న్యాధికి చికిత్స నిమిత్తం రూ. 25,00లు ఒక్కొక్కరికి దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రెడ్డి, 31వ వార్డు నున్న నాగేంద్ర, లక్ష్మీ శివ ప్రసాద్, రమేష్, కోటేశ్వరర రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, పి.వి. రమణ రావు, సిడిసి మెంబర్ పుణ్యవతి, బాబీ, వెంకన్న, ఆశీష్, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### వజ్రస్వర్ణాభరణాలకు

# ‘విశేష’ పేరెన్నికగన్న వైభవ్ జ్యూయలర్స్

- వైభవంగా ప్రారంభమైన ఆభరణాల ప్రదర్శన
- రెండు రోజులపాటు వినియోగదారుల హడావిడి
- ప్రారంభకులు జిల్లా కలెక్టర్ సతీమణి శోభన ప్రవీణ్



విశాఖపట్నం : విశాఖ నగరానికి మణిహారంగా పేర్కొనబడిన వైభవ్ జ్యూయలర్స్ ‘వైభవ్ విశేష’ అనే పేరుతో స్వర్ణాభరణాల ప్రదర్శన ప్రారంభించింది. శని, ఆది వారాల పాటు రెండు రోజులు ఈ ప్రదర్శన నిర్వహింపబడుతుందని ప్రముఖ గ్రాండ్ బే హోటల్‌లో జ్యోతి ప్రజ్వలనతో శనివారం ప్రారంభించినట్లు విశాఖ నగర కలెక్టర్ ప్రవీణ్ కుమార్ సతీమణి శోభన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేతివృత్తితో తయారు చేసిన స్వర్ణాభరణాలను ఈ ప్రదర్శనలో ఉంచినట్లు చెప్పారు. స్వర్ణకారుల వృత్తిని ప్రోత్సహించే ఉద్దేశంతోనే ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. వైభవ్ జ్యూయలర్స్‌లో కేవలం మహిళల కోసమే ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్ల ఆమె తెలిపారు. స్వర్ణకారులచే తయారు చేయించబడిన పాతకాలం నాటి అద్భుత మోడల్స్‌తో ఈ ప్రదర్శనలో ఉంచినట్లు వైభవ్ జ్యూయలర్స్ సంస్థ జనరల్ మేనేజర్ జె. రఘునాధ్ పేర్కొన్నారు. ఈ విశేష ప్రదర్శన శని, ఆది వారాలు ఉంటుందని తెలిపారు. నగర వాసులు ఈ ప్రదర్శనను తిలకించి స్వర్ణకారులను ప్రోత్సహించవలసినదిగా కోరారు.







### ప్రాంగణ నియామకాలలో గీతం రికార్డు

# 1002 మంది విద్యార్థులకు ఉద్యోగాలు



సాగర్‌నగర్ : ప్రాంగణ నియామకాలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులు రికార్డును నెలకొల్పారు.గత రెండు నెలలుగా జరుగుతున్న వివిధ కంపెనీల ప్రాంగణ నియామకాలలో గీతం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 1002 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించి ఈ రికార్డు నెలకొల్పారు. ఇప్పటి వరుకు దాదాపు 30 కంపెనీలు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో అన్ని పరీక్షలను ఎదుర్కొని గీతం విద్యార్థులు ఈ ఘనత సాధించారు.

ప్రముఖ ఐటి సంస్థ మైక్రోసాఫ్ట్, డెలాయిట్, ఎన్‌సిఆర్, టిసిఎస్, ఎక్సెంచూర్, స్టేట్ స్ట్రీట్, ఇన్ఫోమేటికా, వేల్యూల్యాబ్స్, ఇన్‌వెనియో, మూసిగ్మా, వర్చ్యుషా, టెక్‌స్పెక్ట్, వేల్యూ మూమెంటమ్, ఓపెన్ టెక్ట్స్, అపీల్ గ్రూప్ ఈ ప్రాంగణ నియామకాలను చేపట్టాయని గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు తెలిపారు.గీతం ఎంబిఎ విద్యార్థులు సైతం ప్రాంగణ నియామకాలలో సత్తా చాటారని ఆయన వెల్లడించారు. గీతం ప్రాంగణాల నుంచి విద్యార్థులకు విస్తృత ఉద్యోగ అవకాశాలు లభించేలా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్లు తెలిపారు.

**అత్యధిక వేతనం 15 లక్షలు.**

గీతం విశాఖ ప్రాంగణం నుంచి ఎంపికయిన విద్యార్థికి ప్రముఖ ఐటి సంస్థ మైక్రో సాఫ్ట్ 15 లక్షల రూపాయల వార్షిక వేతనంతో పాటు ఇతర అలవెన్స్‌లను ప్రకటించగా మరో ఐదుగురు విద్యార్థులకు ఒకొక్కరికి రూ.10.23 లక్షల రూపా యిల వార్షిక వేతనానిప్రకటించింది. టిసిఎస్ సంస్థ డిజిటల్ విభాగానికి రూ 7.లక్షల ప్యాకేజీని ప్రకటించింది. డెల్లాయిట్ గ్లోబల్ అప్లికేషన్ స్టూడియోకు ఎంపికయిన విద్యార్థులకు రూ. 6.2 లక్షల వార్షిక వేతనం అంద చేయనున్నట్లు ఆసంస్థ వెల్లడించింది. ఎన్‌సిఆర్‌కు ఎంపికయిన విద్యార్థులకు రూ.6.5 లక్షల రూపాయల చోప్పన వార్షిక వేతనం లభించనుంది.ప్రపంచ ప్రసిద్ది చెందిన ఎఫ్ ఎల్ సంస్థ మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు 4.5 లక్షల వార్షిక వేతనాన్ని ప్రకటించగా వాల్యూ లేబ్స్, ఇన్‌వెనియో సంస్థలు 4 లక్షల రూపాయల వార్షిక వేతనాన్ని ప్రకటించాయి.రానున్న రెండు నెలలో మరికొన్ని కంపెనీలు గీతంలో ప్రాంగణ నియామకాలకు రానున్నాయని రిజిస్ట్రార్ తెలిపారు. కాగా ప్రముఖ సంస్థలకు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, అభినందించారు.



# వైభవంగా షణ్ముఖార్చన



పెందుర్తి : అన్ని గ్రహాలు అనుకూలంగా ఉండాలని, సర్వ మానవాళి, అన్ని జీవరాశులు సుఖంగా ఉండాలని కోరుతూ శ్రీ షణ్ముఖ అర్చన మరియు హెూమం ఘనంగా నిర్వహించినట్లు షణ్మత స్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపా నందేంద్ర సరస్వతి మహాస్వామి ఉద్బోధించారు. శనివారం మహాస్వామి దివ్యమంగళాశీస్సులతో బాలస్వామి ఆధ్వర్యంలో శారదా పీఠంలో లక్ష చండీయాగం, అతిరుద్రం సహా షణ్ముఖ అర్చన మరియు హెూమం విశేషంగా నిర్వహించినట్లు శ్రీచరణులు పేర్కొన్నారు. దీనివలన భారత దేశమునకు శతృవుల బెడద ఉండదని, ఆశేతు హిమాచలం పంటలు సశ్యశ్యామలంగా పండుతాయని వైభవంగా ఈ హెూమ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్వామి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా డా. సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో పీఠాధిపతులలో పూజ్యస్వామీజీలు ఎందరో ఉంటారని అందులో మహాస్వామి మొదటి వరుసలో ఉంటారని అన్నారు. ఎన్నెన్నో గ్రంధాలు స్వామీజీ పరిశీలించిన మహాస్వామి ఈ సమయంలో నాతో ఈ షణ్ముఖ హెూమం నిర్వహించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

అనంతరం శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి హెూమం, పూర్ణాహుతి కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో పీఠం ట్రస్టీ ఆర్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సెల్ఫ్ డిఫెన్స్ క్రీడలలో ఆసక్తి పెంచుకోవాలి

## యువతకు ‘మళ్ల’ హితబోధ



సింధియా: పారిశ్రామికప్రాంతం జీవీయంసీ 49వ వార్డు మల్కాపురం మరిడిమాంబ కళ్యాణమండపంలో రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలను మాజీ ఎమ్మెల్యే, విశాఖ నగర వైకాపా అధ్యక్షులు డా.మళ్ళ విజయప్రసాద్ ప్రారంభించారు. శనివారం విశాఖ నిజ షోతోకన్ స్పోర్ట్స్ కరాటే అషోసియోషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మళ్ళ విజయప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సెల్ఫ్ డిఫెన్స్ క్రీడలలో ఆసక్తి పెంచుకోవాలని, తద్వారా సంఘ విద్రోహుల నుంచి తమను తాము కాపాడుకోవాలని అన్నారు. కరాటే పై పురుషులతోపాటు, స్త్రీలు కూడా ఆసక్తి చూపుతున్నారని, ఇది శుభపరిణామమని అన్నారు. క్రీడల పట్ల ప్రతీ ఒక్కరూ ఆసక్తి కనబర్చాలని, పిల్లల తల్లిదండ్రుల ప్రొత్సహించాలని సూచించారు. అషోసియోషన్ అధ్యక్షులు నాయుడు మాట్లాడుతూ ఈ పోటీలు రెండు రోజులు పాటు జరుగుతాయని అనంతరం 5వ తేదీన జరగబోవు పోటీలకు సినీనటులు సుమన్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సినీనటులు ప్రసన్నకుమార్, మాజీ డిప్యూటి మేయర్ దాడి సత్యన్నారాయణ, మాజీ కార్పోరేటర్స్ కలిదిండి బద్రీ, పిల్లాకన్నబాబు, వైకాపా నాయకులు అంగరామ్‌ప్రసాద్, దొడ్డికిరణ్, పిలకరాము, అషోసియోషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### విరాట్ కోహ్లినే అతిపెద్ద సూపర్‌స్టార్

కోల్‌కతా: టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లిని క్రికెట్‌లో సూపర్ స్టార్ అని దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ గ్రేమ్ స్మిత్ ప్రశంసల వర్షంతో ముంచెత్తాడు. టెస్టు క్రికెట్‌ను సజీవంగా ఉంచగలిగే ఆటగాళ్లలో విరాట్ కోహ్లి ముందు వరుసలో ఉంటాడని తెలిపాడు. శుక్రవారం(నవంబర్ 2)న కోల్కతాలో జగ్మోహన్ దాల్మియా వార్షిక కాన్‌క్లేవ్ లో ప్రసగించిన గ్రేమ్ స్మిత్.. ఈ ఏడాది కోహ్లికి బాగా కలిసొచ్చింది. వన్డేల్లో అతి తక్కువ ఇన్నింగ్స్‌లో 10 వేల పరుగులు చేయడం, వరుసగా సెంచరీలు చేసి ప్రపంచంలో అత్యుత్తమ బ్యాట్స్‌మన్‌గా తన విలువను పెంచుకున్నాడు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com